హైదరాబాద్‌లో యాక్సిడెంట్.. గంగారం యువకుడి మృతి

నవతెలంగాణ -తాడ్వాయి

ములుగు జిల్లా తాడ్వాయి మండలం గంగారం గ్రామానికి చెందిన కొడిమాల ప్రణయ్ రెడ్డి(26) గురువారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో అక్కడికక్కడే మృతి చెందాడు. గత కొన్ని సంవత్సరాలుగా ప్రణయ్ రెడ్డి హైదరాబాదులో ప్రైవేట్ జాబ్ చేస్తూ తల్లిని పోషించుకుంటూ అక్కడనే జీవనం సాగిస్తున్నారు. విధులు నిర్వహించుకుని ఇంటికి వస్తున్న క్రమంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందినట్లు సమాచారం. ప్రణయ్ మృతితో గంగారం గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.





అనుదినం జనస్వరం

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక



1 హన్మకొండ,వరంగల్, జయశంకర్, ములుగు, జనగామ, మహబూబాబాద్

శుక్రవారం 31 మార్చి 2023

కళ్యాణ మహోత్సవంలో జెడ్పీటీసీ

నవతెలంగాణ -మహాముత్తారం

మహాముత్తారం మండలం లోని నర్సింగాపూర్ గ్రామంలో శ్రీరామనవమి సందర్భంగా సీతారాముల కళ్యాణమహోత్సవ కార్యక్రమం గురువారం ఘనంగా నిర్వహించారు. జెడ్పీ ఫ్లోర్ లీడర్, జెడ్పీటీసీ లింగమల్ల శారద దుర్గయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పక్కల సడవలి, మాజీ జడ్పిటిసి మడిపల్లి



సమ్మయ్య సర్పంచ్ లక్కిరెడ్డి శ్రీనివాసరెడ్డి కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కమనీయం సీతారాముల కళ్యాణం

- ఘనంగా శ్రీరామనవమి వేడుకలు

నవతెలంగాణ-పాలకుర్తి

శ్రీరామనవమి వేడుకలను పురస్కరించుకుని గురువారం మండలంలోని వల్మిడీ, బొమ్మెర, పాలకుర్తితోపాటు పలు గ్రామాల్లో సీతారాముల కళ్యాణం కమనీయంగా జరిగింది. వల్మిడి లో సీతారామచంద్ర స్వామి, బమ్మెరలో కోదండరామస్వామి, పాలకుర్తిలో శ్రీసోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయంతో పాటు పాటిమీది ఆంజనేయస్వామి ఆలయాల్లో సీతారాముల కళ్యాణం అత్యంత వైభవంగా జరిగాయి. మండలంలోని విసునూరు, చెన్నూరు, వావిలాల, గూడూరు, ఈరవెన్ను, దర్దేపల్లి, మల్లంపల్లి, లక్ష్మీనారాయణపురం గ్రామాల్లోని ఆంజనేయస్వామి ఆలయాలతో పాటు సీతారామచంద్రస్వామి ఆలయాల్లో సీతారాముల కల్యాణాన్ని నిర్వహించారు. వల్మిడీలో జరిగిన సీతారామచంద్రస్వామి కళ్యాణానికి రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు దంపతులు, జిల్లా కలెక్టర్ సిహెచ్ శివలింగయ్య దంపతులు పాల్గొని సీతారామచంద్ర స్వామికి పట్టు వస్త్రాలు అందజేశారు. జిల్లా అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయి, డీఆర్డిఓ పిడి రాంరెడ్డి, ఆర్డిఓ కృష్ణవేణి, ఎంపీపీ నల్ల నాగిరెడ్డి, జెడ్పి ఫ్లోర్ లీడర్ శ్రీనివాస రావు, జిల్లా కోఆప్షన్ సభ్యులు ఎండి మదర్, ఐలమ్మ మార్కెట్ కమిటీ చైర్మన్ ముస్కు రాంబాబు, పాలకుర్తి, వల్మిడి ఆలయాల చైర్మన్లు వెనకదాసుల రామచంద్రయ్య శర్మ, వీరమల్ల జైహింద్, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్, పాలకుర్తి, తొర్రూరు సొసైటీల చైర్మన్లు బొబ్బల అశోక్ రెడ్డి, గోనే మైసిరెడ్డి, సర్పంచ్ కత్తి సైదులు, ఉపసర్పంచ్ నీరటి



సోమయ్య, ఎంపీటీసీ సోమనారాయణ. బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి మాచర్ల ఎల్లయ్య, వల్మిడి ఆలయ సలహాదారుడు వీరమల్ల బాబురావు, బిఆర్ఎస్టిఆర్ఎస్ ప్రచార కార్యదర్శి వీరమల్ల రాజు, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు పంగ సైదులు, అర్చక ఉద్యోగుల జేఏసీ రాష్ట్ర కన్వీనర్ డివిఆర్ శర్మ, గ్రామస్తులు వీరమల్ల దేవేందర్ పాల్గొన్నారు.

బమ్మెరలో...

మండలంలోని బమ్మెరలో కోదండ రామాలయంలో సీతారాముల కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. సర్పంచ్ జలగం నాగభూషణం, వైస్ ఎంపీపీ ధార శారద శంకరయ్య, కల్నల్ డాక్టర్ మాచర్ల బిక్షపతి, పాలకుర్తి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు బత్తిని గోపాల్ గౌడ్, ఉపసర్పంచ్ శివరాత్రి సుధాకర్, తదితరులు పాల్గొన్నారు. శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆల యంతో పాటు పాటి మీది ఆంజనేయస్వామి ఆలయంలో జరిగిన సీతారాముల కళ్యాణంలో సర్పంచ్ వీరమనేని యాకాంతరావు, ఆలయ చైర్మన్ వెనుకదాసుల రామచంద్రయ్య శర్మ,అర్చకులు గంగు రఘు, డివిఆర్ శర్మ ల పాల్గొన్నారు.



కన్నుల పండుగగా శ్రీమందరగిరి వెంకటేశ్వర స్వామి కళ్యాణం

నవతెలంగాణ-మహాదేవపూర్

మహాదేవపూర్ గ్రామం పొలిమేరలోని శ్రీ మందరగిరి వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో ఆలయ పూజారి తిరునగిరి నవీన్ చార్యులు ఆధ్వర్యంలో గురువారం రాములవారి కళ్యాణ ఘట్టం కన్నుల పండుగగా జరిగింది. కళ్యాణ రాముడి పెండ్లి తలంబ్రాలు కార్యక్రమానికి భూపాలపల్లి జడ్పీ చైర్‌పర్సన్ జక్కు రాకేశ్, బీఆర్ఎస్ మంథని నియోజకవర్గ ఇంచార్జ్, పెద్దపల్లి జెడ్పీ చైర్మన్ పుట్ట మధు హాజరై కళ్యాణ ఘట్టాన్ని వీక్షించారు. మంథని ప్రజలు సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. సర్పంచ్ శ్రీపతి బాపు, దేవస్థాన చైర్మెన్ శ్రీనివాస్, డైరెక్టర్లు శీలం గట్టయ్య, కూరతోట రామచంద్రం, కాళేశ్వరం దేవస్థానం చైర్మెన్ లింగంపల్లి శ్రీనివాసరావు, కాటారం మార్కెట్ కమిటీ చైర్మన్ పెండ్యాల మమత మనోహర్, బీఆర్ఎస్ మంథని నియోజకవర్గ యువత అధ్యక్షులు భూపెల్లి రాజు, మహిళా అధ్యక్షులు కేదారి గీత, కాళేశ్వరం దేవస్థానం డైరెక్టర్లు, మాజీ చైర్మెన్లు, జిల్లా గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ వెన్నంపల్లి మహేష్, వైస్ ఎంపీపీ బండం పుష్పలత, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు లక్ష్మారెడ్డి, బొమ్మాపూర్ సర్పంచ్ ఓడేటి పద్మ,మాజీ చైర్మెన్ ఓడేటి రవీందర్, ఎంపీటీసీలు,జడ్పీటీసీ గుడాల అరుణ, తదితరులు పాల్గొన్నారు.

శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో

మండలంలోని శ్రీ కాళేశ్వర ముక్తేశ్వరస్వామి దేవస్థానం అనుబంధ దేవాలయమైన శ్రీ సీతారామ చంద్రస్వామి ఆలయంలో గురువారం సీతారాముల కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. అన్నదాన కార్యక్రమం చేపట్టారు. దేవస్థానం ఈవో ఎస్ మహేష్, దేవస్థానం చైర్మన్ లింగంపల్లి శ్రీనివాసరావు, సర్పంచ్ వెన్నపురెడ్డి వసంత మోహన్ రెడ్డి, ఎంపీటీసీ రేవల్లి మమతా నాగరాజు, దేవస్థానం ధర్మకర్తలు కలికోట దేవేందర్, అడప సమ్మయ్య కుంభం పద్మ, సిద్ధాంతి భాను ప్రకాష్ బండి రాజయ్య, ఏ సత్యనారాయణ గౌడ్, కామిడి రామిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



మజ్జిగ మంచి నుండి సౌకర్యం

మహాదేవపూర్ మందరగిరి వెంకటేశ్వర స్వామి దేవస్థానం వెంకటేశ్వర అలివేలు మంగమ్మ కల్యాణోత్సవం సందర్భంగా భక్తులకు జడ్పిటిసి గుడాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో మజ్జిగ, మంచినీటి సౌకర్యం కల్పించారు



పట్టు వస్త్రాలు సమర్పణ

మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన కాళేశ్వరం ముక్తేశ్వర స్వామి దేవస్థానం రామాలయంలో సీతారాముల కళ్యాణం ఆలయ సంప్రదాయాల ప్రకారం గురువారం ఘనంగా నిర్వహించారు. కాళేశ్వరం ముక్తేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ లింగంపల్లి శ్రీనివాసరావు దంపతులు పట్టు వస్త్రాలు సమర్పించారు. మహేష్ సర్పంచ్ వెన్నపురెడ్డి వసంత మోహన్ రెడ్డి, ఎంపీటీసీ రేవల్లి మమతా నాగరాజ్, ధర్మకర్తలు కలికోట దేవేందర్ దంపతులు, అడప సమ్మయ్య, దేవుడా శ్యాం సుందర్, సీనియర్ అసిస్టెంట్ ఉమామహేశ్వం పాల్గొన్నారు.



చలివేంద్రం ఏర్పాటు

ఎమ్మార్పీఎస్ మండల కన్వీనర్ బెల్లంపల్లి సురేష్ అధ్వర్యంలో గురువారం శ్రీ రామ నవమి సందర్భంగా మహదేవపూర్ మండల కేంద్రంలో చలివేంద్రం ఏర్పాటు చేశారు. మంథని రవి తేజ కొలుగురి శ్రీకాంత్, నల్లబూగ బిక్షపతి మహదేవపూర్ టౌన్ ప్రెసిడెంట్ కుమార్ పాల్గొన్నారు.

సీతారామాలయ అభివృద్ధికి సహకరిస్తా...

ఎమ్మెల్సీ కడియం శ్రీహరి

నవతెలంగాణ - స్టేషన్‌ఘన్‌పూర్

మండలంలోని తాటికొండ గ్రామంలో శ్రీసీతారామస్వామి ఆలయ అభివృద్ధికి సహకారాన్ని అందిస్తానని మాజీ డిప్యూటీ సీఎం, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి అన్నారు. గురువారం మండలంలోని తాటికొండ గ్రామంలో శ్రీసీతారామ కళ్యాణ మహోత్సవంలో జడ్పీ చైర్మన్ సంపత్ రెడ్డితోకలిసి కడియం పాల్గొని మాట్లాడారు. ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. తాను మంత్రిగా పనిచేసిన కాలంలో అనేక అభివృద్ధి పనులు చేసినట్లు గుర్తు చేశారు. ఈ రాష్ట్ర రైస్ మిల్లర్స్ ఉపాధ్యక్షుడు బెలిదే వెంకన్న, కార్యనిర్వాహక అధ్యక్షుడు రాపోలు మధుసూదన్‌రెడ్డి, దేవాలయ చైర్మన్ మేకల మల్లేశం, డైరెక్టర్లు అక్కనపల్లి సత్యం, గణపురం అరుణ, నీల



శ్రీను, బూరుగు రవి, మారపాక మనోహర్, రచ్చ సదానందం, భూక్య భద్రు నాయక్, వైస్ ఎంపీపీ, సర్పంచ్ దంపతులు చల్లా ఉమాసుధీర్ రెడ్డి, వైస్ఎంపీపీ చల్లా సుధీర్‌రెడ్డి, దాతలు వేణుముద్దల వెంకట్రామిరెడ్డి, అక్కెనపల్లి బాలరాజు, ప్రధాన అర్చకులు జీడికంటి వరుణాచార్యులు, బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు పొన్నం శ్రీనివాస్, నాయకులు ఐలోని సుధాకర్, పోకలనారాయణ, గణపురం రాజేందర్, వీరస్వామి, ఐలోని మల్లేశం, కుసుమ రమేష్ తదితరులు పాల్గొన్నా రు.



వైభవంగా సీతారాముల కళ్యాణం

నవతెలంగాణ-మంగపేట

మండలంలోని నర్సాపురం బోరు శ్రీసీతారామాంజనేయస్వామి ఆలయంలో జరిగిన సీతారాముల కళ్యాణానికి సీబీఐ మాజీ జాయింట్ డైరెక్టర్ మన్నం నాగేశ్వరరావు, సంధ్య దంపతులు హాజరై స్వామి వారికి పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు అందజేశారు.

కమలాపురం హనుమాన్ టెంపుల్, కమలాపురం పాతూరు బొడ్రాయి, రామాలయం, మండల కేంద్రంలోని అభయాంజనేయస్వామి, చెరుపల్లి రామాలయం, కొత్త బెస్తగూడెం హనుమాన్ టెంపుల్, రాజుపేట వేణుగోపాలస్వామి ఆలయం, అకినేపల్లి మల్లారం శ్రీసీతారామాంజనేస్వామి ఆలయాల్లో శ్రీరామనవమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహా అన్నదానం కార్యక్రమాలను నిర్వహించారు. బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ, సీపీఐ(ఎం), ప్రజా సంఘాల నాయకులు, యువకులు, మహిళలు పాల్గొన్నారు.

రామాలయంలో మహా అన్నదానం



నవతెలంగాణ-గణపురం

మండల కేంద్రంలోని శ్రీ పట్టాభి రామస్వామి దేవాలయంలో శ్రీరామ నవమి పురస్కరించుకొని గురు వారం బీజేపీ రాష్ట్ర నాయకుడు పుప్పాల రజనీకాంత్. దంపతులు ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల కేంద్రంకు చెందిన రజనీకాంత్ హనుమకొండలో స్థిరపడ్డాడు. సొంత ఊరు మమకారంతో శ్రీ పట్టాభి రామస్వామి దేవాలయంలో పలువురిని సన్మానించాడు. తహసిల్దార్ సతీష్ కుమార్. ఎస్సై అభినవ్. ఎంపిటిసి మోటాపోతుల శివశంకర్ గౌడ్. సర్పంచ్ దేవేందర్ గౌడ్. ఆలయ చైర్మన్ తాళ్లపల్లి గోవర్ధన్ గౌడ్. ఉప సర్పంచ్ పోతర్ల అశోక్. బిఆర్ఎస్ పార్టీ మండల అధికార ప్రతినిధి పోతర్ల మల్లికార్జున్. ఆలయ పూజారులను. పత్రిక విలేకరులను. రామాలయ కమిటీ సిబ్బంది ని ఘనంగా సన్మానించారు.

శ్రీరామనవమి కళ్యాణ మహోత్సవ వేడుకలు





గణపురం మండలంలోని బుద్దారం శ్రీ పర్వత వర్ధిని సహిత రామలింగేశ్వర స్వామి దేవాలయంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ గండ్ర సత్యనారాయణ రావు పద్మ దంపతులు పాల్గొన్నారు. ఆలయ ప్రధాన అర్చకుడు శేషం శేషాచార్యులు సమక్షంలో కళ్యాణ వేడుక నిర్వహించారు. స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. మండల కేంద్రంలోని శ్రీ పట్టాభి రామస్వామి దేవాలయంలో బీజేపీ నియోజకవర్గ ఇన్చార్జ్ చందుపట్ల కీర్తిరెడ్డి, ఆర్ఎన్ఆర్ వ్యవస్థాపక అధ్యక్షుడు కట్టంగూరి రామ్ నర్సింహారెడ్డి ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనా చారి హాజరై ప్రత్యేక పూజలు చేశారు. సర్పంచ్ గండ్ర ఆగంరావు, గణపురం మండల వైస్ విడిదినేని అశోక్ ఎంపిటిసి శివశంకర్ గౌడ్, సర్పంచులు పొట్ల నగేష్. మామిడి రవి, రామంచ భద్రయ్య, కుమారస్వామి, మమత సుధాకర్, ఓద్దుల విజయ అశోక్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మల్హర్‌రావు : మండలంలోని తాడిచెర్ల వేంకటేశ్వర, ఓసిపి బ్లాక్-1 క్యాంపులోని షిర్డిసాయిబాబా, దుర్గామాత, మందిరాల్లో సీతారామచంద్రస్వామి కళ్యాణ మహోత్సవం ఆలయ కమిటి ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. రామగిరి మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి కళ్యాణ మహోత్సవాన్ని తిలకించారు.



ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలి

- ఎమ్మెల్యే గండ్ర, వరంగల్ రూరల్ జెడ్పీ చైర్‌పర్సన్ గండ్ర జతి

నవతెలంగాణ-గణపురం

ప్రజలందరూ శ్రీరాముని ఆశీస్సులతో సుఖ సంతోషాలతో ఉండాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి. వరంగల్ రూరల్ జెడ్పీ చైర్‌పర్సన్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి అన్నారు. గురువారం గణపురం మండలం చెల్పూర్ గ్రామంలో గ్రామస్థులు, ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన సీతారాముల కల్యాణ మహోత్సవంలో వారు పాల్గొన్నారు. సర్పంచ్ నడిపెల్లి మధుసూదన్‌రావు, ఎంపీటీసీలు సుధర్మ మలహ్రావు, చెన్నూరి రమాదేవి మధుకర్, నాయకులు పిన్నింటి శ్రీనివాసరావు, మాధవరావు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ మధుసూదనాచారికి సన్మానం

నవతెలంగాణ-గణపురం



తెలంగాణ తొలి సభాపతి ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనా చారిని గురువారం భారత జాగృతి జిల్లా యువజన అధ్యక్షుడు సూర్యదేవర కార్తీక్ ఆధ్వర్యంలో సన్మానించారు. శ్రీరామనవమి పురస్కరించుకొని శ్రీ పట్టాభి రామ స్వామి దేవాలయానికి చేరుకున్న ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనా చారిని ఆలయ అర్చకులు శ్రీ గోవర్ధన చార్యులు ఆహ్వానించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనా చారిని పలువురు సన్మానించారు. ఈ సందర్భంగా మధుసూదనాచారి మాట్లాడుతూ భూపాలపల్లి నియోజక వర్గాన్ని ఎంతో అభివృద్ధి చేశానన్నారు. గణపురం మండలం పై ప్రత్యేక ప్రేమ ఉందని, తాను ఈ మండలం పై ప్రత్యేక దృష్టి పెట్టానన్నారు. ప్రజలు సన్మార్గంలో నడవాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు భైరగాని కుమార స్వామి, నరసింహస్వామి, పాసి కంటి రామకృష్ణ. ఆలయ చైర్మన్ తాళ్లపల్లి గోవర్ధన్, పోతర్ల మల్లికార్జున్, మార్క కుమారస్వామి, మార్క మొగిలి పాల్గొన్నారు.

సందర్శకులకు అన్నిరకాల సేవలు

నవతెలంగాణ-మహాదేవపూర్



గ్రామ పంచాయతీ పరిధి ప్రసిద్ధ పుణ్య క్షేత్రం శ్రీ మందరగిరి వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో శ్రీ రామ నవమి సందర్భంగా లయన్స్ క్లబ్ కాళేశ్వరం, మహాదేవపూర్ కార్యదర్శి మడక మధు ఆధ్వర్యంలో గురువారం ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని సర్పంచ్ శ్రీపతిబాపు ప్రారంభించారు. ఆలయ ఆవరణలో కాళేశ్వరం దేవస్థానం మాజీ చైర్మన్ గుడాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత మజ్జిగ పంపిణీ కేంద్రాన్ని పరిశీలించారు. వాలింటర్లు గా సేవలు అందించడానికి వచ్చిన గంగ పుత్ర యువజన సంఘం సభ్యులను అభినందించారు. సేవలందించిన మహాదేవపూర్ హైస్కూల్, డిగ్రీ కళాశాల విద్యార్థులను అభినందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ శ్రీనివాస్,డైరెక్టర్లు కూరతోట రాం చంద్రం,శీలం గట్టయ్య,జిల్లా గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ వెన్నంపల్లి మహేష్ , తదితరులు పాల్గొన్నారు.

కళ్యాణ మండపం వద్ద తొక్కిసలాట

మహదేవపూర్ మందరగిరి వెంకటేశ్వర స్వామిదేవస్థానం ఆధ్వర్యంలో గురువారం వెంకటేశ్వర స్వామి అలివేలు మంగకళ్యాణోత్సవం సందర్భంగా వచ్చిన సందర్శకులకు భద్రత కల్పించకపోవడంతో కళ్యాణ మండపం వద్ద తొక్కిసలాట జరిగింది. సౌకర్యాలు కల్పించడంలో దేవస్థానం పాలకవర్గం పూర్తిగా విఫలమైందని పలువురు ఆరోపిస్తున్నారు. కళ్యాణం టికెట్ కొన్న వారికి కళ్యాణం జరుగుతున్న సందర్భంగా లోనికి రానివ్వకపోవడంతో ఎవరికీ వారే కళ్యాణంలో పాల్గొన్నారు.

'బలగం' మొగిలయ్యకు ఆపన్న హస్తం



నవతెలంగాణ-దుగ్గొండి

ఇటీవల విడుదలై ప్రజాదారణ పొందుతున్న తెలంగాణ సినిమా' 'బలగం' చివరి ఎమోషనల్ పాట పాడి అందరిని ఆకట్టుకున్న నర్సంపేట నియోజకవర్గం దుగ్గొండి మండల కేంద్రానికి చెందిన బుడగ జంగాల కళాకారులు మొగిలయ్య అనారోగ్యంతో బాధపడుతున్నాడు. డయాలసిస్ ద్వారా చికిత్స పొందుతున్నాడు. ఈ విషయాన్ని తెలుసుకున్న నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి స్పందించి, ముఖ్యమంత్రి సహాయనిధి నుండి చికిత్స పూర్తయ్యే వరకు వైద్య ఖర్చులకు ఎంత ఖర్చులైనా సీఎం సహాయనిధి నుండి ఎల్ఓసి చెక్కును అందజే స్తామన్నారు. రెండు రోజుల్లో వైద్యం కోసం మొదలయ్యేను హైదరాబాద్ నిమ్స్ హాస్పటల్‌కు తరలిస్తామన్నారు. ఈ బాధ్యతను స్థానిక నాయకులు రైతు సమన్వయ సమితి మండల కోఆర్డినేటర్ తోకల నర సింహారెడ్డికి అప్పగించారు. మొగులయ్య కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని మొగిలయ్య త్వరగా కోలుకొని తన కల ద్వారా తెలంగాణ సంస్కృతికి జీవం పోసి అనేక మందిని అలరించాలని కోరారు.

తెలంగాణ రైల్వే ఎంప్లాయీస్ బృందం ఆర్థిక సాయం

నవతెలంగాణ-కాజీపేట

తెలుగు చిత్రసీమలో ఎన్నో వేల సినిమాలు వచ్చినప్పటికి తెలంగాణ యాస భాషలో మానవ సంబంధాలను సహజంగా ఆవిష్కరించన గొప్ప చిత్రం బలగం. ఈ చిత్రంలో చివరి ఎమోషనల్ పాట వరంగల్ జిల్లా దుగ్గొండి గ్రామానికి చెందిన బుడగజంగాల కళాకారులు పస్తం మొగులయ్య కొమురమ్మ లు పాడి కన్నీళ్ళను తెప్పించిన విషయం విధితమే. ఇరువురు కళాకారులు అధిక షుగర్‌తో పాటు రెండు కిడ్నీలు కోల్పోయి దయనీయ స్థితిలో ఉన్నారు. తెలంగాణ రైల్వే ఎంప్లాయిస్ బృందం వారికి విషయం తెలపగా రూ.20వేలు ఆర్థిక సహాయం గురువారం అందించారు. ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న మొగిలయ్య కుటుంబానికి ఆర్థిక



సహాయం అందించడానికి ప్రతి ఒక్కరు ముందుకు రావాలని కోరారు. తెలంగాణ రైల్వే ఎంప్లాయిస్ జేఏసీ కన్వీనర్ దేవులపల్లి రాఘవేందర్, చైర్మన్ కోండ్ర నర్సింగారావు, కో కన్వీనర్లు పాక వేదప్రకాష్, అనుమాస సంతోష కుమార్, రవిందర్, తిరుపతి, ప్రవీణ్ కుమార్, రామగిరి ప్రదీప్ కుమార్, మూర్తి, భాస్కర్, కూరపాటి శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు చేయాలి

- సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు తక్కల్లపల్లి శ్రీనివాసరావు

నవతెలంగాణ-భూపాలపల్లి

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు చేయాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తక్కల్లపల్లి శ్రీనివాస రావు అన్నారు. సీపీఐ ఆధ్వర్యంలో కొనసాగుతున్న ప్రజా పోరు యాత్ర ముగిసిన అనంతరం గురు వారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని పాత ఎర్ర చెరువు సమీపంలో నిరుపేదలు వేసుకున్న గుడిసెలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్ ఆధ్వర్యంలో పాత ఎర్ర చెరువు వద్ద నిరుపేదలు గుడిసెలు నిర్మించుకున్న స్థలం వద్ద పార్టీ జండాను శ్రీనివాసరావు ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో శ్రీనివాసరావు మాట్లాడుతూ... రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వం కూడా



ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరిచిన విధంగా నిరుపేదలకు ఇల్లు లేని వారికి ఇళ్ల స్థలాలు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు చేస్తామని ప్రకటించి ఒక్కరికి కూడా డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వలేదన్నారు. దీంతో సీపీఐ ఆధ్వర్యంలో ఇళ్ల స్థలాల కోసం పోరాటాలు చేయాల్సి వచ్చిందన్నారు. కేంద్ర బీజేపీ ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలను, ప్రైవేటుపరం చేస్తుందని అన్నారు. సింగరేణి నీ ప్రైవేటు పరం చేయబోమని ప్రధాని ప్రకటించి బడా పెట్టుబడి దారులైన అంబానీ, అదా నీలకు అప్పగించి తెలంగాణ ప్రజలను మోడీ మోసం చేస్తున్నాడని అన్నారు కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను బీఆర్ఎస్ నాయకులు వ్యతిరేకించాలని అన్నారు. అవసరమైతే ఆ పార్టీ పార్లమెంటు సభ్యులు పార్లమెంటు సమావేశాలను స్తంభింపచేయాలని అన్నారు. రానున్న ఎన్నికల్లో బీజేపీకి ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. సీపీఐ ప్రజా పోరు యాత్ర ఏప్రిల్ 5వ తేదీన హనుమకొండలో ముగింపు సభ భారీ ఎత్తున నిర్వహిస్తామన్నారు. సభకు సీపీఐ, ఏఐటియుసి నాయకులు కార్యకర్తలతో పాటు గుడిసె వాసులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు ఈ సమావేశంలో సీపీఐ జిల్లా కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్, పట్టణ నాయకులు సోతుకు ప్రవీణ్‌కుమార్, కే సతీష్, కుడుదుల వెంకటేష్, సిపిఐ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి విజయసారథి, నాయకులు సుగుణ జ్యోతి, చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

అభయాంజనేయస్వామి కాలనీలో వైభవంగా సీతారాముల కళ్యాణం

నవతెలంగాణ-హన్మకొండ చౌరస్తా

హన్మకొండ హంటర్ రోడ్ లోని శ్రీ అభయాంజనేయస్వామి కాలనీలో అభయాంజనేయస్వామి దేవాలంయంలో గురువారం సీతారాముల కళ్యాణం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఆలయ ప్రధాన పూజారి శ్రీరామశర్మ కళ్యాణ మహోత్సవం జరిపించారు. రాజేందర్ కుటుంబ సభ్యులు తలంబ్రాలు, గునిగంటి రమేష్‌రావు కుటుంబ సభ్యులు పుస్తెమట్టెలు, పేర్యారి శ్రీధర్‌రావు కుటుంబ సభ్యులు పట్టు వస్త్రాలు, తక్కల్లపెల్లి సంపత్‌రావు ముత్యాల దండలు, కత్తిర రమేష్ కుటుంబ సభ్యులు పూలదండలు సమకూర్చారు. అనంతరం లక్ష్మీప్రసాద్ ట్రైల్స్ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మెన్ మార్త రాజేందర్, ఆలయ కమిటీ సభ్యులు పిన్నింటి కిషన్‌రావు, తక్కలపల్లి సంపత్‌రావు, కిషన్‌రావు, పిన్నింటి వెంకటేశ్వర్‌రావు, కాలనీ కమిటీ అధ్యక్షులు పేర్యారి శ్రీధర్‌రావు, ప్రధాన కార్యదర్శి బోయినపెల్లి దేవేందర్‌రావు, కోశాధికారి ప్రకాష్, కత్తి రమేష్, మహేందర్, రాజేశ్వర్‌రావు, ఆలయ కమిటీ సభ్యులు గాదె



రాజేందర్, కాలనీ కమిటీ మెంబర్స్ సుధాకర్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, వసంతరావ్ తదితరులు పాల్గొన్నారు.



పార్టీ బలోపేతానికి యూత్ కృషి చేయాలి

- ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు

నవతెలంగాణ-మల్హర్‌రావు

కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి యూత్ కాంగ్రెస్ నాయకులు కృషి చేయాలని జాతీయ కాంగ్రెస్ కార్యదర్శి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీదర్ బాబు పిలుపునిచ్చారు. యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో చేపట్టిన యూత్ జోడో...బూత్ జోడో కార్యక్రమంలో మంథని నియోజకవర్గం నుండి రాష్ట్ర స్థాయిలో రెండో స్థానంలో నిలిచిన బండ కిషోర్ రెడ్డి తోపాటు పలువురు యూత్ కాంగ్రెస్ నాయకులను ఎమ్మెల్యే సన్మానించి, ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా శ్రీదర్ బాబు మాట్లాడారు మంథని నియోజకవర్గంలో యూత్ కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయాలన్నారు. నిరుపేదలకు గతంలో కాంగ్రెస్ పార్టీ అందించిన ,అధికారంలోకి వస్తే అందించే సంక్షేమ పథకాలపై వివరించాలన్నారు. దేశంలో బిజెపి, రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వాలు నిత్యావసర సరుకులు, ఇందనాలపై పెంచుతున్న ధరలు, సామాన్య ప్రజలపై పడుతున్న భారాన్ని ఎండగట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు,యూత్ నాయకులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అవగాహనా సదస్సు

నవతెలంగాణ- కాటారం



విద్యార్థులు చెడు వ్యసనాల బారిన పడవద్దని కాటారం ఎస్సై శ్రీనివాస్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని కస్తూర్బా పాఠశాల, తెలంగాణ గురుకుల బాలబాలికల పాఠశాలలో ఏర్పాటుచేసిన అవ గాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. యువత చదువుపై దృష్టి పెట్టాలని, పట్టుదలతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించి తల్లిదండ్రుల కోరికలను తీర్చాలని పేర్కొన్నారు. విద్యార్థులు సైబర్ క్రైమ్ పట్ల అవగాహన కలిగి ఉండాలని, ఇంట్లో ఉన్న పెద్ద వాళ్లకు తెలియ చెప్పాలని, నేరాలు జరగకుండా జాగ్రత్త పడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలిస్ కానిస్టేబుళ్లు లక్ష్మీరాజ్, సతీష్, డబ్ల్యూ పిసి స్వాతి, కస్తూర్బా పాఠశాల ప్రధానోపాధ్యాయులు సునీత, ఉపాధ్యాయులు పిల్లలు, తదితరులు పాల్గొన్నారు.



అనుచరుడి కుటుంబానికి ఎమ్మెల్యే సీతక్క ఓదార్పు

నవతెలంగాణ-మంగపేట

ములుగు ఎమ్మెల్యే ధనసరి సీతక్క ప్రధాన అనుచరుడు లక్కీ అనిల్ కుమార్ తండ్రి లక్కీ పిచ్చయ్య గురువారం మృతిచెందగా ఆయన కుటుంబాన్ని ఓదార్చారు. మండలంలోని అకినేపల్లి మల్లారం ఎస్టీ కాలనీకి తన పార్టీ నాయకులతో కలిసి వెళ్లిన సీతక్క పిచ్చయ్య మృదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో టిపిసిసి కార్యదర్శి పైడాకుల అశోక్, ములుగు మండల అధ్యక్షులు ఎండీ చాంద్ పాషా, మండల అధ్యక్షులు మైల జయరాం రెడ్డి, ములుగు వర్కింగ్ కమిటీ అధ్యక్షులు ఆకు తోట చంద్రమౌళి, సర్పంచ్ ఎండీ అహ్మద్ పాషా, చింత నిప్పుల భిక్షపతి, గందె శ్రీను, గ్రామ పార్టీ అధ్యక్షుడు మైనుద్దీన్, సీనియర్ నాయకులు వల్లెపల్లి శివయ్య, సింగిల్ విండో డైరెక్టర్ బాలకృష్ణ, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చెట్టిపల్లి వెంకటేశ్వర్లు, మండల ఉపాధ్యక్షులు తూడి భగవాన్ రెడ్డి, ప్రధానకార్యదర్శి అయ్యోరి యానయ్య, సాంబశివరావు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.









కమనీయం... శ్రీ సీతారాముల కళ్యాణం











నవతెలంగాణ-హనుమకొండ

శ్రీరామ సుగుణధామ రఘువంశ జలధి సోమ..సీతా మనోభిరామ సాకేత సార్వభౌమా... అంటూ శ్రీరామచంద్రుడిని కీర్తిస్తూ భక్తులు పులకించిపోయారు. శ్రీరామనవమి సందర్భంగా ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా గురువారం శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం కన్నుల పండువగా కొనసాగింది. భక్తులు పెద్ద ఎత్తున ఆలయాలకు తరలివచ్చారు. జగదానందుడి కళ్యాణాన్ని కనులారా వీక్షించి, ఊరువాడ పులకించింది. వినయ గుణ సంపన్నుడు.. శ్రీరామచంద్రుడు.. జానకి మాతను తన దేవేరిగా చేరుకున్న అరుదైన సందర్భం. లోకనాయకుని దివ్య కల్యాణోత్సవం విశ్వ కళ్యాణంగా భాసిల్లింది. మంగళ స్నానాలు.. కంకణ ధారణలు.. నూతన వస్త్రాలంకరణలు.. ముత్యాల తలంబ్రాలు.. పండితుల వేదమంత్రాల ఘోషతో రాములవారు సీతమ్మ మెడలో మాంగల్యధారణ చేసిన ఘట్టం నేత్రానందాన్ని కలిగించింది. వరంగల్, హనుమకొండ జిల్లాల్లోని ప్రధాన రామాలయాలతో పాటు గ్రామీణప్రాంతాల్లోని ఆలయాల్లో స్వామివారి పెళ్లి సంబరాలు అంబరాన్ని తాకాయి. శ్రీరామ, జయరామ.. జయ జయ రామ. పారాయణాలు, మంగళ వాయిద్యాలతో ఆలయ ప్రాంగణాలు మార్మోగాయి. భక్తులే పెళ్లి పెద్దలుగా మారి సీతమ్మను రామునికి కన్యాదానం చేశారు కానుకలను సమర్పించి భక్తి సాగరంలో మునిగిపోయారు. శ్రీ సీతారాముల పెళ్లి సందడిని కనులారా వీక్షించి తరించారు. భక్తితో ప్రణమిల్లి పారవశ్యం చెందారు. వడపప్పు పానకాలను ప్రసాదంగా స్వీకరించారు. ఆలయాల వద్ద అన్నదాన కార్యక్రమాలతో కోలాహలం నెలకొంది. పోటెత్తిన భక్తులతో రామమందిరాలన్నీ కిక్కిరిసిపోయాయి. కాగా. ఆయా జిల్లాల్లో జరిగిన శ్రీసీతారాముల కళ్యాణ వేడుకల్లో జిల్లా మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, నగర మేయర్, జిల్లా పరిషత్ చైర్మన్‌లు, కలెక్టర్లు తో పాటు తదితర ప్రముఖులు, అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొని ఆదర్శ దంపతులను దర్శించుకుని మొక్కులు చెల్లించారు.

గురువారం శ్రీరామనవమి పర్వదినం పురస్కరించుకొని వరంగల్ పశ్చిమ నియోజకవర్గం హంటర్ రోడ్ న్యూ శాయంపేట 31 డివిజన్ లోని పలు ఆలయాల్లో సీతారాముల కళ్యాణ మహోత్సవంలో స్థానిక కార్పొరేటర్ మామిండ్ల రాజుతో కలిసి పశ్చిమ ఎమ్మెల్యే , ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆ సీతారాముల కళ్యాణం ఎంతో అంగరంగ వైభవంగా జరిపిస్తున్న ప్రజలకు ఆలయాల అర్చకులకు భక్తులకు శ్రీరాముని ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మాడిశెట్టి శివశంకర్ , డివిజన్ బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

వేలేరు : వేములవాడ దేవస్థానం దత్తత తీసుకున్న మండల కేంద్రం వేలేరులోని రుద్ర రామేశ్వరాలయంలో శ్రీరామ నవమి పర్వదినం సందర్భంగా అంగరంగ వైభవంగా సీతారాముల కళ్యాణం నిర్వహించారు. ఉదయంనుండే గ్రామంలో కల్యాణ ఉత్సవ కార్యక్రమంలతో కోలాహలం కనిపించింది. స్వామి వారికి వెన్నవరం చంద్రశేఖర్ రెడ్డి, మొగిలిచెర్ల సుదర్శనం, డాక్టర్ వేంకటేశ్వర్లు, బొల్లికొండ రాజు, కాసం రాజిరెడ్డి దంపతులతోపాటు గ్రామస్తులు పట్టు వస్త్రాలు పుస్తె మట్టెలు సమర్పించారు. గ్రామ పంచాయతీ పాలకవర్గం తరపున సర్పంచ్ కాయిత మాధవరెడ్డి, ఉపసర్పంచ్ సద్దాం హుసేన్, ఎంపీటీసీ ఇట్టబోయిన సంధ్య, వార్డు సభ్యుల దంపతులు స్వామి వారి తలంబ్రాలు సమర్పించారు. ఆలయ అర్చకులు సత్యనారయణ శర్మ, పరమేశ్వర శర్మ కళ్యాణ మహోత్సవాన్ని అశేష భక్తుల మధ్య రామనామ స్మరణంతో ఘణంగా నిర్వహించారు. కార్యక్రమంలో పురప్రముఖులు, ప్రజలు, భక్తులు పాల్గొన్నారు.

పరకాల : కళ్యాణ కమనీయం అంగరంగ వైభవంగా అత్యంత భక్తిశ్రద్ధలతో సీతారాముల కళ్యాణ మహోత్సవాలను ఆలయాల ప్రధానార్చకులచే గురువారం నిర్వహించారు. పట్టణంలోని శ్రీ భవాని కుంకుమేశ్వర ఆలయం ఆలయ కమిటీ డైరెక్టర్ బండి శ్రీధర్ ఆధ్వర్యంలో సీతారామ కళ్యాణ మహోత్సవాన్ని ఏర్పాటు చేయగా ఆలయ పూజారి భక్తుల సమక్షంలో వేదమంత్రాల ఉచ్చరణతో సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ సోదా అనితా రామకృష్ణ, వైస్ చైర్మన్ రేగురు జైపాల్ రెడ్డి, స్థానిక కౌన్సిలర్లు, పట్టణ ప్రముఖులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కళ్యాణాన్ని తిలకించారు. అనంతరం తీర్థప్రసాదాలు, అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. మలకపేట భక్తాంజనేయ ఆలయంలో అత్యంత భక్తిశ్రద్ధలతో సీతారాముల కల్యాణ మహోత్సవం ఆలయ అర్చకులు కమిటీ చైర్మన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయగా వేల సంఖ్యలో చుట్టు గ్రామాల భక్తులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు. అలియాబాద్ గ్రామంలో టీఆర్ఎస్ యూత్ అధ్యక్షులు శాతరాసి సనత్ ఆధ్వర్యంలో ఘనంగా సీతారాముల కళ్యాణ మహోత్సవం నిర్వహించగా పరకాల మున్సిపల్ చైర్పర్సన్ షో ద అనిత రామకష్ణ, వైస్ చైర్మన్ రేగురు జైపాల్ రెడ్డి, వైస్ ఎంపీపీ మధుసూదన్ రెడ్డి, స్థానిక సర్పంచ్ రమాదేవి సుధాకర్‌రావులు పాల్గొనగా అర్చకులు సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ వైభవంలో భక్తులు, ప్రజలు కళ్యాణ మహోత్సవాన్ని చూసి పులకించి పోయారు అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ప్రగతి సింగారంలో ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి స్వగ్రామం ప్రగతి సింగారం గ్రామంలో ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి దంపతుల ఆధ్వర్యంలో కళ్యాణ మహోత్సవాన్ని ఘనంగా ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చల్ల ధర్మారెడ్డి దంపతులు రాముల వారికి పట్టు వస్త్రాలను సంప్రదాయబద్ధంగా సమర్పించారు. అ నంతరం ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ శ్రీరామ నవమి సందర్భంగా ప్రజలకు కష్టాలు తొలగి, సుఖ సంతోషాలతో పాడిపంటలు మంచిగా పండాలని, నిరుద్యోగ యువతకు ఉద్యో గ అవకాశాలు ఆ భగవంతుడి ఆశీస్సులు కల్పించి ఉద్యోగాలు వచ్చేలా చూడాలని, అందరూ చల్లగా ఉండాలని అన్నారు. అనంతరం ఆలయ అర్చకుల ఆధ్వర్యంలో తీర్థప్రసాద తో పాటు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

దామెర : దామెర మండలంలో ఒగ్లాపూర్, దామెర, ఊరుగొండ, దమ్మన్నపేట, లాదెళ్ల మొదలైన అన్ని గ్రామాల్లో శ్రీ సీతారాముల కళ్యాణం కనుల పండుగగా ప్రజలంతా ఐకమత్యంతో జరుపుకున్నారు .ఒగ్లాపూర్ లో విగ్రహ దాత ఆకుల కుమారస్వామి ఆధ్వర్యంలో సీతారాముల కళ్యాణం గ్రామ అభివద్ధి కమిటీ చైర్మన్ శ్రీధర్ రెడ్డి ఏర్పాట్లు చేయించారు. ఊరుగొండలో సర్పంచ్ సత్యనారాయణరెడ్డి జరిపించారు. లాదెళ్లలో ఎంపీపీ కాగితాల శంకర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. కళ్యాణం అనంతరం అన్ని గ్రామాలలో మహా అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు.

శాయంపేట : మండల కేంద్రంలోని శివ మార్కండేయ శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ సముదాయాలలో శ్రీ మత్స్యగిరి స్వామి ఆలయంలో గురువారం శ్రీరామనవమిని పురస్కరించుకొని ఘనంగా సీతారాముల కల్యాణ మహోత్సవాన్ని నిర్వహించారు. ఆలయ అర్చకులు మార్త రాజ్ కుమార్, రంగు యాదగిరి, ఆరుట్ల కృష్ణమాచార్యులు వేదమంత్రోచ్చరణల మధ్య కన్నుల పండుగగా కళ్యాణ మహోత్సవాన్ని అంగ రంగ వైభవంగా నిర్వహించారు.ఈ ఉత్సవాలలో పాల్గొన్న పి ఎసిఎస్ చైర్మన్ కుసుమ శరత్, సర్పంచ్ కందగట్ల రవి దంపతులు స్వామి వారికి పట్టు వస్త్రాలు, తలంబ్రాలు సమర్పించారు. అనంతరం చైర్మన్ శరత్, సీనియర్ న్యాయవాది లెక్కల జలంధర్ రెడ్డి మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కొప్పులలో సర్పంచ్ గోలి మాధురి మహేందర్ రెడ్డి ఉత్సవాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ లు బాసాని సూర్య ప్రకాష్, సామల బిక్షపతి, ఉపసర్పంచ్ సుమన్, ప్రతాప్ సేనారెడ్డి, భక్తులు పాల్గొన్నారు.

ప్రగతిసింగారంలో ఎమ్మెల్యే ధర్మారెడ్డి ఆధ్వర్యంలో...

మండలంలోని ప్రగతి సింగారం గ్రామంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయంలో శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని గురువారం పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి జ్యోతి దంపతులు సీతారామచంద్రస్వామి కళ్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. స్వామివారికి పట్టు వస్త్రాలు, తలంబ్రాలు సమర్పించారు. ఆలయ అర్చకులు వేద మంత్రోచ్చారణల మధ్య కళ్యాణ మహోత్సవాన్ని ప్రజల జయ జయద్వానాల మధ్య జగదభిరాముడి కళ్యాణం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ శ్రీరాముని ఆశీస్సులతో ప్రజలందరూ ఆయురారోగ్యాలు సుఖ సంతోషాలతో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పోతూ సుమలత రమణారెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

నర్సంపేట : శ్రీరామ నవమి సందర్భంగా వివిధ దేవాలయాల్లో సీతారామ కళ్యాణ వేడుకలు ఘనంగా నిర్వహించారు. గురువారం పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర దేవాలయం, అభయాంజనేయ దేవాలయం, రామాలయం, వేణుగోపాల స్వామి దేవాలయం, వల్లబ్‌నగర్‌లోని హన్మాన్ గుడిలో సీతారామ కళ్యాణ వేడుకలు కనులు విందుగా సాగింది. హిందూ శాస్త్రయుక్తంగా పూజారుల మంత్రోశ్చరణల నడుమ ఈ కళ్యాణ వేడుకలను తిలకిస్తూ భక్తులు మంత్రముగ్ధులైయ్యారు. వాసవీ కళ్యాణ మండపం, రెడ్డి ఫంక్షన్ హాల్, పద్మశాలి గార్డెన్‌లోశ్రీరామ నవమి ఉత్సవాలను నిర్వహించారు. సర్వాపురం హన్మాన్ గుడిలో, గురి జాలలో సీతారామ కళ్యాణ వేడుకుల అంగరంగా వైభంగా సాగాయి.

దుగ్గొండి : జగదేక వీరుడైన శ్రీరాముడు, జగన్మాత సీతమ్మ తల్లి కళ్యాణోత్సవం గురువారం మండలంలోని పలు గ్రామాల్లో అత్యంత వైభవంగా జరిగింది.మండల కేంద్రంతో పాటు నాచినపల్లి, కేశవాపురం ఆలయాల్లో సీతారాముల కళ్యాణం వైభవంగానిర్వహించారు.నాచినపల్లి, కేశవాపురం ఆలయాల్లో సీతారాముల కళ్యాణం ఉత్సవాల్లో నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి పాల్గొని పుణ్య దంపతులకు పట్టు వస్త్రాలు సమర్పించి, మొక్కులు చెల్లించుకున్నారు. మండల కేంద్రంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్, మండల రైతు కోఆర్డినేటర్ తోకల నరసింహారెడ్డి, స్థానిక సర్పంచ్ మంజుల ఆధ్వర్యంలో కల్యాణ ఉత్సవం ఘనంగా నిర్వహించారు. కళ్యాణ ఉత్సవాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని సుఖసంతోషాలతో ఉండాలని భగవంతుని కోరుకున్నారు. అనంతరం ఆలయాల్లో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో ఎంపీపీ కాట్ల కోమలాభద్రయ్య, శానబోయిన రాజ్ కుమార్, కామిశెట్టి ప్రశాంత్, శంకేశి రమేష్, పోలోజు లింగమూర్తి, కూస రమేష్, కక్కర్ల ప్రమోద్, గుండెకారి రవికుమార్, ధర్మారెడ్డి,సర్పంచులు, ఉప సర్పంచులు, ఎంపీటీసీలు భక్తులు పాల్గొన్నారు.

మట్టెవాడ : శ్రీ రామనవమి పురస్కరించుకొని గురువారం వాడ వాడల ప్రజలు సీతారాముల కళ్యాణం ఘనంగా జరుపుకున్నారు. మామిడాకుల తోరణాలతో, పూల పందిళ్ళతో ఎంతో అందంగా ముస్తాబు చేసిన కళ్యాణ మండపాలలో సీతమ్మ తల్లిని శ్రీరాముడికి ఇచ్చి వివాహం చేసే తంతు ఎంతో అపుర్వంగ నిర్వహించుకున్నారు.వరంగల్ ఎంజీఎం వైద్యులు డాక్టర్ వాసుదేవ రావు ఆధ్వర్యంలో శ్రీరామనవమిని పురస్కరించుకొని రామచంద్ర అపార్ట్మెంట్లో నవమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. శ్రీ కాశీవిశ్వేశ్వరస్వామి ఆకారపువారి గుడి ఆలయ ప్రధాన అర్చకులు లంక శివకుమార్ శర్మ పౌరహిత్యంలో రాములోరి కళ్యాణోత్సవంలో సీతమ్మ మెడలో రాములోరు తాళి కట్టి, తలంబ్రాలు పోసే తంతు కన్నులకు కట్టినట్టుగా, కనువిందుగా, మనసుకు హత్తుకునే విధంగా కొనసాగింది లోక కళ్యాణం ప్రజారోగ్యంన్నీ కాంక్షిస్తూ చేపట్టిన సీతారాముల కళ్యాణం లో అపార్ట్మెంట్ వాసులు ఎంతో ఉత్సాహంగా భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు.

శ్రీ సీతారాములస్వామి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆయన ఆశీస్సులతో నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివద్ధి పదంలో తీసుకువెళ్లడం జరుగుతుందని వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్ అన్నారు. శ్రీరామ నవమిని పురస్కరించుకొని వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని పలు డివిజన్లలలో జరుగుతున్న శ్రీ సీతారాముల కల్యా ణ వేడుకలలో తూర్పు ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్ గురువారం పాల్గొన్నారు. 35వ డివిజన్ పుప్పాల గుట్టలో శ్రీ ముత్యాలమ్మ అభయాంజనేయ స్వామి వారి దేవాలయంలో జరిగిన శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవంలో పాల్గొన్న ఆయన స్వామివారిని పూజించిన అనంతరం మాట్లాడారు.ఎమ్మెల్యేతో పాటు కార్పొరేటర్ సోమిశెట్టి ప్రవీణ్,మర్రి శ్రీనివాస్,డివిజన్ ముఖ్య నాయకులు,డివిజన్ అధ్యక్షులు,యూత్ నాయకులు ఉన్నారు.

ఎల్కతుర్తి : శ్రీరామ నవమి పురస్కరించుకొని సీతారాముల కళ్యాణం ఘనంగా, మండలంలో నిర్వహించారు. మండల కేంద్రంలో శివాలయంలో సర్పంచ్ కొమ్మిడి నిరంజన్ రెడ్డి దంపతుల ఆధ్వర్యంలో, ఘనంగా నిర్వహించారు. అదేవిధంగా దామెర, కేశవాపూర్, చింతలపల్లి, సూరారం, గోపాల్పూర్, పెంచికలపేటలో సర్పంచ్ సామల జమున సురేష్ రెడ్డి, దంపతులు సీతారామ కళ్యాణం ఘనంగా నిర్వహించి నగర సంకీర్తన చేశారు.

నడికూడ : మండల కేంద్రంలోని శ్రీ వీరాంజనేయ స్వామి ఆలయంలో అలాగే మండలంలోని సర్వాపూర్, చర్లపల్లి, కంటాత్మకూర్ పలు గ్రామాల ఆలయాలలో అంగరంగ వైభవంగా శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణ మహోత్సవం లోక కళ్యాణర్థమై వేద పండితులతో, నడికుడలో గోపీనాథ్ శర్మ ఆధ్వర్యంలో అంగరంగ వైభవోపేతంగా నిర్వహించారు. ఈ కల్యాణమహోత్సవంలో గ్రామ సర్పంచ్ ఊర రవీందర్ రావు నిర్మల దంపతులు, బోగి శ్రీలత రవీందర్, మేకల రమేష్, చాడ తిరుపతిరెడ్డి, అలాగే బిఆర్ఎస్ మండల అధ్యక్షులు దురిశెట్టి చంద్రమౌళి (చందు)రజిత దంపతులు, ఎంపిటిసి మేకల సతీష్, కల్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు. ఆలయ నిర్మాత దాతలు ఐనటువంటి గోడిశాల శంకరయ్యసౌజ్ఞ దేవి, గోడిశాల రమేష్ రాధిక, గోడిశాల రాజేష్ జ్యోతి దంపతులకు నడికూడ గ్రామ ప్రజలు శ్రీ రామ నవమి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భజన మండలి భక్తులు, గ్రామ సర్పంచ్లు, ఎంపీటీసీలు, గ్రామ నాయకులు, భక్తులు, గ్రామ ప్రజలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొని భక్తిశ్రద్ధలతో ఆ దేవదేవుని ఆశీస్సులు అందుకున్నారు.

పర్వతగిరి : శ్రీరామ నవమి పర్వదినం సందర్భంగా మండల కేంద్రంలో పర్వతగిరి గ్రామ సర్పంచ్ చింతపట్ల మాలతీ సోమేశ్వర్‌రావు ఆధ్వర్యంలో శ్రీసీతారాముల కల్యాణ మహోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీటీసీ మాడుగుల రాజు, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు రంగుకుమార్, వార్డు సభ్యులు అక్కల రేణుక, నాగుల బాబు, కంటెం ఏకాంతం,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.అలాగే పర్వతగిరి మండల కేంద్రము లో గల శ్రీ పర్వతాల శివాలయం గుట్టకు శ్రీరామ నవమి పర్వదినం పురస్కరించుకుని మండలం లోని ఆయా గ్రామాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనగా వేసవి కాలము కావడం చేత తాగు నీటి కోసం గుట్టపై చిన్నపాక శ్రీకాంత్ చల్లనితాగునీటి సౌకర్యం కల్పించారు.అలాగే మండలంలోని కల్లేడ లో శ్రీ కొలను వెంకటేశ్వర స్వామి ఆలయం లో వేడుకలు వైభవ్వోపేతంగా నిర్వహించారు.మండలం లోని ఏనుగల్ లో శ్రీ సీతారాముల కళ్యాణం వేడుకలను వరంగల్ మాజీ ఎంపీ సిరిసిల్ల రాజయ్య పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కిసాన్ కాంగ్రెస్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు బొంపెల్లి దేవేందర్ రావు,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అనిమిరెడ్డి కష్టారెడ్డి తదితరులు పాల్గొన్నారు.మండలం లోని చింతనెక్కొండ లో శ్రీ రామాలయ ప్రాంగణం లో సర్పంచ్ గటిక సుష్మ ఆధ్వర్యంలో సీతారాముల కల్యాణ మహోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ఉప సర్పంచ్ దేవేందర్, ఎంపిటిసి లు మౌనిక,సుభాషిణి,నాయకులు గటిక సురేష్, సాయిలు, శ్రీకాంత్,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.అలాగే మండలంలోని వడ్లకొండ లో శ్రీరామ నవమి సందర్భంగా శ్రీ రంగనాయకస్వామి గుట్ట ప్రాంగణంలో సర్పంచ్, సర్పంచ్‌లో ఫోరం మండల అధ్యక్షుడు ఆమడగాని రాజుయాధవ్ ఆధ్వర్యంలో ఘనంగా పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమం లో ఉప సర్పంచ్ వుప్పలయ్య,యూత్ కమిటీ సభ్యులు,భక్తులు పాల్గొన్నారు. కొంకపాక శివాలయం లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజలు నిర్వహించారు.

కాశిబుగ్గ : సీతారాముల జీవితం యువతరానికి ఆదర్శనీయమని రైతుబంధు సమితి వరంగల్ జిల్లా అధ్యక్షురాలు ఎల్లవుల లలిత కుమార్‌యాదవ్ అన్నారు. వరంగల్ వ్యవసాయ మార్కెట్ సమీపంలోని ఎస్సార్ నగర్ ఆంజనేయ స్వామి దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో గురువారం సీతారాముల కల్యాణ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన లలిత యాదవ్ కళ్యాణ వేడుకలు అనంతరం మహా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈకార్యక్రమంలో హన్మకొండ పిఎసిఎస్‌చైర్మన్ ఇట్యాల హరికిష్ణ, తెలంగాణ ఉద్యమకారుడు కేతిరి రాజశేఖర్, ఆలయ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు మార్త సుభాష్, మచ్చర్ల స్టాలిన్, అర్చకులు రాచర్ల రాజు, ఆలయ కమిటీ ప్రతినిధులు రాజ్ కుమార్, అశోక్, రాజవీరు, ప్రభాకర్, సత్యం, రాజు, సతీష్, రాజేందర్, సంతోష్, రాకేష్, చందు, అఖిల్, నరేష్, మహేష్ పాల్గొన్నారు.

నెక్కొండ రూరల్ : ఊరురా కన్నుల పండుగగా అంగరంగ వైభవంగా సీతారాముల కళ్యాణ మహోత్సవ వేడుకలు నిర్వహించారు. సాయిరెడ్డిపల్లె, రెడ్లవాడ, పత్తిపాక, బొల్లికొండ, అలంకానిపేట, అప్పల్‌రావుపేట, వెంకటాపురం గ్రామాల్లో జరిగిన సీతారాముల కల్యాణ వేడుకల్లో ఆయా గ్రామాల సర్పంచులు స్వామివార్లకు పట్టు వస్త్రాలను తలంబ్రాలను సమర్పించి కళ్యాణ క్రతువులు జరిపించారు. అలంకాని పేట రామాలయంలో జరిగిన కళ్యాణ వేడుకల్లో ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి పాల్గొన్నారు. ఎమ్మెల్యే మండలంలోని పలు రామాలయాలు దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమాల్లో ఎంపీపీ జాటోత్ రమేష్, జెడ్పిటిసి సరోజన హరికిషన్, మండల పార్టీ అధ్యక్షుడు సంఘని సూరయ్య రెడ్లవాడ సొసైటీ చైర్మన్ జలగం సంపత్ రావు, సర్పంచులు అనంతలక్ష్మి రవి, శ్రీధర్ నాయక్ ,కుమార్, శ్రీలత ప్రసాద్, సరిత తిరుమల్, మేడిద మానస శ్రావణ్, పెండ్లి స్రవంతి రవి, ఆలయకమిటీ సభ్యులు పాల్గొన్నారు.

కాశిబుగ్గ : శ్రీరామనవమి సందర్భంగా గురువారం 14వ డివిజన్ ఏనుమాముల ఎన్టీఆర్ నగర్ లోని హనుమాన్ దేవాలయంలో సీతారాముల కళ్యాణ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేశాల పూర్ణ చందర్ దంపతులు, కాసర్ల రఘు దంపతులు స్వామివారికి పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు, పుస్తెలుఅందజేశారు. కళ్యాణ మహోత్సవం అనంతరం మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో యువసేన యూత్ సభ్యులు, గ్రామ అభివద్ధి కమిటీ ప్రతినిధులు, గ్రామ పెద్దలు, మహిళలు పాల్గొన్నారు.

ఆత్మకూర్ : కోరి కొలిచే వారికీ కొంగు బంగారమైన శ్రీ సీత రాములోరి కళ్యాణం వేద పండితులు అంగరంగ వైబోవంగ నిర్వహించారు. గురువారం ఆత్మకూరు మండల కేంద్రంలోని శ్రీ వేణుగోపాల స్వామి దేవాలయంలో వేద పండితులు ఆరుట్ల మాధవ మూర్తి పర్యవేక్షణలో శ్రీ సీతారాముల కళ్యాణం తంతును నిర్వహించారు. ఈ వేడుకుల్లో రాష్ట్ర సర్పంచుల ఫోరం నాయకులు పర్వతగిరి రాజు మహేశ్వరి, ఆలయ అధ్యక్ష కార్యదర్శులు తింగిలికర్ సత్యనారాయణ,వంగాల బుచ్చిరెడ్డి, మాజీ సర్పంచ్ పలకల మంజుల,బిఆర్ఎస్ నాయకులు వంగాల భగవాన్ రెడ్డి స్వాతి,మునుకుంట్ల సతీష్,పావని రవీందర్, తదితరులు పాల్గొన్నారు. గూడెప్పాడ్ సీతారాముల దేవాలయంలో వేద పండితులు ఆరుట్ల కేశవా మూర్తి పర్యవేక్షణలో వేద పండితుల బందం కనుల పండుగగా కల్యాణ ఘట్టని నిర్వహించారు. ఈ వేడుకల్లో మాజీ ఎంపీపీ దంపతులు బీరం సునంద సుధాకర్ రెడ్డి,స్థానిక సర్పంచ్ బీరం శ్రీలత,ఉపసర్పంచ్ వీసం శ్రీనివాస్ రెడ్డి,ఎంపీటీసీ బీరం రజినీకర్ రెడ్డి,మాజీ వైస్ ఎంపీపీ జనగాం సాంబయ్య,తదితరులు పాల్గొన్నారు. తిరుమలగిరి గ్రామంలో సర్పంచ్ రంపీస మనోహర్ ఆధ్వర్యంలో శ్రీ సీతారాముల కళ్యాణంలో తంతును నిర్వహించారు. అక్కంపేటలోని శ్రీ సీతారాముల స్వామి దేవాలయంలో నిర్వహించిన కల్యాణ వేడుకల్లో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఎన్కతాళ్ల రవీందర్,ఆత్మకూరు మార్కెట్ చైర్మన్ బొల్లబోయిన రాధా రవి యాదవ్ స్థానిక సర్పంచ్ ఎన్కతాళ్ల విజయ హంసాల్ రెడ్డి,లింగమడుగుపల్లె గ్రామంలో జరిగిన కల్యాణ వేడుకల్లో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వేముల నవీన్ దంపతులు,స్థానిక సర్పంచ్ జిల్లపెల్లి రాజేశ్వరి దంపతులు పెద్దాపురం రామాలయంలో జరిగిన వేడుకల్లో జడ్పీటీసీ కక్కెర్ల రాధికా,స్థానిక సర్పంచ్ సావురే కమల,బిఆర్ఎస్ నాయకులు రాయరాకుల రవీందర్ బొల్లోజు కుమారస్వామి,గట్టు వేను దంపతుల,కక్కెర్ల సుధాకర్,తదితరులు పాల్గొన్నారు.

రాయపర్తి : శ్రీ రాములోరి కళ్యాణం వేద మంత్రాల నడుమ, భక్తజన సంద్రంలో కన్నుల పండుగగా అంగరంగ వైభవంగా జరిగింది. గురువారం మండల కేంద్రంలోని ఎనిమిది వందల సంవత్సరాల చరిత్ర గలిగిన శ్రీ రాములవారి ఆలయంలో శ్రీరామ నవమి పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీ సీతారాముల కళ్యాణం ఏర్పాటు చేయగా పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు - ఎర్రబెల్లి ఉషా దయాకర్ రావు ముఖ్యఅతిథిగా విచ్చేయగా అర్చకులు రామకష్ణ చార్యులు పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికారు. మంత్రి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. తదుపరి కళ్యాణం మహోత్సవంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఆలయ అభివద్ధికి, గ్రామంలో బొడ్రాయి స్థాపనకు 50 లక్షలు ఇవ్వనున్నట్లు హామీ ఇచ్చారు. గ్రామస్తులు ఏకతాటిపై నిలిచి కార్యక్రమాలను విజయవంతం చేయవలసిందిగా సూచించారు. చరిత్ర కలిగిన ఆలయాలకు కేసీఆర్ ప్రభుత్వం నుండి సహాయ సహకారాలు ఉంటాయని తెలిపారు. శ్రీ రాములవారి ఆలయాన్ని ఒక కళాఖండంగా తీర్చిదిద్దాలని కోరారు. ప్రజలు సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని భగవంతుని కోరుకున్నట్లు తెలిపారు. రాయపర్తి సర్పంచ్ గారె నర్సయ్య దంపతులు మంగళ వాయిద్యాలతో ముత్యాల తలంబ్రాలను దేవాలయానికి తీసుకువచ్చి స్వామివారికి సర్పించారు. గ్రామంలోని పుర ప్రముఖులు, ప్రజలు కళ్యాణ మహోత్సవంలో పాల్గొని భక్తి పరవశంలో మునిగిపోయారు. ఈ కార్యక్రమంలో దాతలు బిల్లా సుధీర్ రెడ్డి, మల్యాల శ్రీనివాస్ రావు, ఆకుల సురేందర్ రావు, ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి, జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, ఎంపీటీసీలు బిల్లా రాధిక సుభాష్ రెడ్డి, ఐత రాంచందర్, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మునవత్ నర్సింహా నాయక్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, మండల పార్టీ ఉపాధ్యక్షుడు ఎండీ నయీమ్, మచ్చ సత్యం, నరసింహమూర్తి, సింహాద్రి, వేణు, సుధాకర్, రాము, అనిల్, మైస వెంకటేశం, తదితరులు పాల్గొన్నారు.

ఖానాపురం : మండల కేంద్రంలోని అశోక్ నగర్, మంగళివారిపేట, రంగాపురం, గ్రామాలలో శ్రీరామనవమి పండుగను పురస్కరించుకుని శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవాలు ఘనంగా నిర్వహించారు.కళ్యాణ మహోత్సవానికి స్థానిక ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి హాజరై సీతాదేవి పల్లకి మోశారు. అనంతరం ఆలయాలలో నిర్వహించిన ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. ఎమ్మెల్యే వెంట ఒడిసిఎంఎస్ చైర్మన్ గుగులోతు రామస్వామి నాయక్, ఎంపీపీ వేములపల్లి ప్రకాశరావు, జెడ్పిటిసి బత్తిని స్వప్న శ్రీనివాస్, మండల పార్టీ అధ్యక్షులు మహాలక్ష్మి వెంకట రామ నరసయ్య, సర్పంచులు, ఎంపిటిసి లు, పార్టీ నాయకులు, ఆలయ కమిటీ బాధ్యులు, తదితరులు పాల్గొన్నారు.

సంగెం : శ్రీరామ నవమి పర్వదినాన్ని పురస్కరించుకుని సీతారాముల కళ్యాణోత్సవ వేడుకలను మండలంలో గురువారం ఘనంగా నిర్వహించారు. మండలంలోని వివిధ గ్రామాల్లోని దేవాలయాల వద్ద ప్రత్యేకంగా పందిర్లు వేసి,మామిడి తోరణాలతో సుందరంగా అలంకరించారు.ప్రజా ప్రతినిదులు సీతారాముల కళ్యాణం కోసం పట్టువస్త్రాలు సమర్పించారు . మండలంలోని గవిచర్ల గ్రామంలోని సీతారామచంద్రస్వామి ఆలయంలో నిర్వహించిన కళ్యాణ వేడుకల పై రుపురెడ్డి వరుణ్ రెడ్డి కీర్తిరెడ్డి, కూర్చున్నారు.ఈ వేడుకలకు హై కోర్టు మాజీ ప్రధాన న్యాయ మూర్తి లింగాల నర్సింహారెడ్డి హాజరై వేడుకలను తిలకించారు. అదేవిధంగా సంగెం మండల కేంద్రంలో ఎంపిపి కళావతి నరహరి,ఎంపిటిసి మల్లయ్య అనిత దంపతులు, రామచంద్రాపురంలో ఎంపిటిసి రజిత రాజు దంపతులు, కాట్రపల్లిలో సర్పంచ్ సాగర్ రెడ్డి,మనాలిని రెడ్డి దంపతులు, ఎంపీటీసీ గాయపు ప్రచూర్ణా భాస్కర్ రెడ్డి దంపతులు,గురుస్వామి గోగుల రాజేందర్ రెడ్డి, చింతలపల్లిలో శివాలయం చైర్మెన్ శ్రీనివాస్ శ్రీలత,సర్పంచ్ రవికుమార్ స్రవంతి, ఎంపిటిసి పావని యుగెందర్,వేద పండితుల అధ్వర్యంలో నిర్వహించిన కళ్యాణ మహోత్సవం వేడుకల్లో పాల్గొన్నారు.కోట వెంకటాపురం గ్రామంలో రామాలయంలో జరిగిన కల్యాణోత్సవంలో చైర్మన్ దంపతులు బాల శ్రీనివాస్ రెడ్డి మధురిమ, గ్రామ పెద్దలు కమిటీ సభ్యులు పాల్గొన్నారు. వివిధ గ్రామాల్లో ప్రజలు అధిక సంఖ్యలో తరలి వచ్చి కళ్యాణోత్సవంలో పాల్గొన్నారు.అనంతర దేవాలయాల వద్ద దాతలు చొల్లేటి రవీంద్రప్రతాపరెడ్డి,బాల పిన్నారెడ్డి మమత సహకారంతో ఘనంగా అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ గూడ సుదర్శన్ రెడ్డి, నాయకులు దోనికెల శ్రీనివాస్, గాయకు హేలందర్ రెడ్డి,మాధవరెడ్డి,కర్ర రాజిరెడ్డి,చెవ్వ రమేష్,వనమారెడ్డి,సుధన్ రెడ్డి,సుందర సత్సంగ్ సభ్యులు వార్డు సభ్యులు,వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

హసన్‌పర్తి : మండలంలోని ఆయా గ్రామాలలో శ్రీరామ నవమి వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో శ్రీరామ భక్తులు ప్రత్యేక మండపాలు ఏర్పాటు చేసి రాములోరి కళ్యాణాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. గ్రేటర్ 66వ డివిజన్ కేంద్రం ఆర్‌టీసీ కాలనీలో శ్రీరామ సేవా సమితి, పాత మార్కెట్ వీధిలోని శ్రీరాజరాజేశ్వరస్వామి దేవాలయంలో, ఇందిరా కాలనీలో, శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయ ప్రాంగణాలలో వేదమంత్రోచ్చరణల నడుమ సీతారాముల కళ్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. రాముడి కళ్యాణాన్ని తిలికించేందుకు వర్ధన్నపేట ఎమ్మెల్యేలు ఆరూరి రమేష్, ధనసరి సీతక్క, స్థానిక కార్పోరేటర్ గురుమూర్తి శివకుమార్, మాజీ కార్పొరేటర్ నాగమల్ల ఝాన్సీలక్ష్మీసురేష్, అత్మ చైర్మెన్ కందుకూరి చంద్రమోహన్, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు పావుశెట్టి శ్రీధర్, బీజేపీ డివిజన్ అధ్యక్షుడు మేకల హరిశంకర్, ముదిరాజ్ సంఘం నాయకుడు పిట్టల కుమారస్వామి, నాగమల్ల సంతోష్‌లు సీతారాముల కళ్యాణాన్ని తిలకించి స్వామివారి ఆశిస్సులు అందుకున్నారు. ఆయా గ్రామాలలో రాములోరి కళ్యాణాన్ని తిలకించేందుకు వివిద పార్టీల ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు, స్వచ్ఛంద సేవా సంస్థ ప్రతినిధుల రాకతో శ్రీరాములోరి కళ్యాణ మండపాలు కిక్కిరిసిపోయాయి. ఒక వైపు భక్తులు, మరో వైపు రాజకీయ నాయకులు, ప్రజాప్రతినిధులు సీతారాముల కళ్యాణాన్ని తిలకించి భక్తిపారవశ్యంతో ఉప్పొంగిపోయారు. ఈ కార్యక్రమంలో శ్రీరామసేవా సమితి భక్తులు, కాలనీవాసులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



























కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహావిష్కరణను జయప్రదం చేయాలి



నవతెలంగాణ-శాయంపేట

కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పద్మశాలీలందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరుతూ ముద్రించిన కరపత్రాలను గురువారం చేనేత సొసైటీలో పంపిణీ చేశారు. పరకాల పట్టణంలోని ఆర్టీసీ డిపో దగ్గర ఏప్రిల్ 2న చేపట్టనున్న కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహా వి ష్కరణకు మండలంలోని పద్మశాలి కులస్తులందరూ హాజరై జయప్రదం చేయాలని ఆహ్వాన కమిటీ సభ్యులు కోరారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ మామిడి శంకర్ లింగం, వంగరి సాంబయ్య, దిండిగాల రజనీకాంత్, పోరండ్ల వేణు,సాయి,ఆలేటి శ్రీను,పల్నాటిరాంబాబు, కార్మికులు పాల్గొన్నారు.

మంత్రి ఎర్రబెల్లికి సర్పంచ్ మాలతి శుభాకాంక్షలు



నవతెలంగాణ-పర్వతగిరి

శ్రీరామ నవమి సందర్భంగా రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ను ఆయన స్వగృహంలో లో గురువారం పర్వతగిరి సర్పంచ్ చింతపట్ల మాలతిసోమేశ్వరరావు కలిసి శ్రీరామ నవమి సందర్భంగా పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలి పారు. ఈ కార్యక్రమంలో వార్డుసభ్యులు ఏకాంతం, చిదిరాల వేణు గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

భూకబ్జాదారుల తీరు మారేదెన్నడో.!?



నవతెలంగాణ-వరంగల్

తెలంగాణ రాష్ట్ర ఏర్పడిన నుండి వరంగల్ నగరం అత్యంత అద్భుతంగా అభివృద్ధి చెందుతున్నది. హైదరాబాద్ తర్వాత వరంగల్ కు వివిధ దేశాల నుండి అనేకమైన పరిశ్రమలు రావడం వల్ల వరంగల్‌లో భూములకు మంచి గిరాకీ ఉంటుంది. అందువల్ల కొంతమంది భూకబ్జాదారులు, రౌడీ షీటర్లు ఒక ముఠాగా ఏర్పడి నిత్యం స్థానిక పోలీస్ స్టేషన్ కు వెళ్తూ పోలీసులను మచ్చికచేసుకొని ఖాళీగా ఉన్న జాగలపై, అదేవిధంగా మధ్యతరగతి ప్రజలు నివాస స్థలాలకు కోసం కొనుక్కున్న భూములపై కన్నేసి నగరం నడిబొడ్డున భూ అక్రమనలు రోజురోజుకు పెట్రేగిపోతున్నా యనీ పలువురు అనుకుంటున్నారు. ప్రస్తుతం పోలీస్‌కమిషనర్ ఏవి రంగనాథ్ విధుల పట్ల బాధ్యతతో వుంటూ నేరాలను అరికట్టడంలో పోలీస్ అధికారులను అప్రమత్తం చేస్తూ బాధితులకు అండగా ఉండి బాధితులకు న్యాయం చేస్తూ ఇప్పటికీ ఒక ప్రత్యేకతను చాటుకుంటున్నారు. వరంగల్ కమిషనర్ ఆఫ్ పోలీస్‌గా ఏవీ రంగనాథ్ నియామకమైన వెంటనే మొదటిసారిగా తమ శాఖలో విధులు నిర్వర్తిస్తున్న పోలీస్ అధికారులపై చర్యలు తీసుకోవడం వలన నగర ప్రజలకు పోలీస్ కమిషనర్ ఏవీ రంగనాథ్ పట్ల పూర్తి నమ్మకం కలిగిందని పలువురు చర్చించుకుంటున్నారు.

నగరంలోభూకబ్జాదారులు పెట్రేగిపోగుతున్న క్రమంలో కమిషనర్ ప్రత్యేక చొరవతో ఫిర్యాదు చేసిన వారిపట్ల కొంత

పోలీసులను తప్పుదోవ పట్టిస్తున్న భూ కబ్జాదారులు
సీపీ ఆఫీసులో రౌడీషీటర్‌లే ఫిర్యాదు చేస్తున్న వైనం
తప్పుడు ఫిర్యాదులు చేసిన వారిపట్ల చర్య లేవి ?

సానుభూతి చూపిస్తూ అక్రమంగా భూకబ్జాలు చేసిన వారిని పిలిపించి పోలీసువిచారణ అధికారికి అప్పజెప్పి, క్షుణ్ణంగా విచారణ చేసి, నిజమైన భూ యజమానులకు అండ గా ఉండి భూ కబ్జాదారుల పైన కేసులు పెట్టి జైల్లోకి పంపించిన సంఘటనలు లేకపోలేదు. కానీ కొంతమంది రౌడీషీటర్లు భూకబ్జాదారులు సైతం ఇదే తడువుగా భావించి భూములు కొనుగోలు చేసిన మధ్యతరగతి ప్రజలు పైన ఫిర్యాదులు చేసిన సంఘటనలు లేకపోలేదు. విచారణ అధికారులు క్షేత్ర స్థాయిలో డాక్యుమెంట్స్ పరిశీలించిన తరువాత భూకబ్జాదారులైన రౌడీషీటర్లు తప్పుడు ఫిర్యాదులు ఇవ్వడం మూలంగా లోతుగా వారి నేరచరిత్రను తెలుసు కొని ఫిర్యాదు చేసిన వారి పట్ల కేసులు పెట్టిన సంఘటనలు ఉన్నట్లు సమాచారం. ఒకవేళ విచారణ అధికారులు క్షుణ్ణంగా పరిశీలించకపోతే అసలుదారులైన భూయజమానులకు ఇబ్బం దులు కలిగేవని, క్షుణ్ణంగా పరిశీలిస్తే తప్ప అసలైన వారికి న్యాయం జరిగేది కాదేమో అని పలువురు చర్చించుకుంటున్నారు ఏదేమైనప్పటికీ భూకబ్జాదారుల్లో గుండెల్లో గుబులు గుబులు అవుతున్నదని పలువురు చర్చించుకుంటున్నారు.

భూకబ్జాదారులవేటలో టాస్క్ ఫోర్స్ అధికారులు

ఇటీవల భూకబ్జాదారులనే ఆరోపణలు ఎదుర్కుంటున్న పలువురిని టాస్క్ ఫోర్స్ అధికారులు తీసుకువెళ్లి విచారణ చేయడం క్షేత్రస్థాయిలో పరిశీలించడం ఫిర్యాదు చేసిన వారిలో కూడా నేరం రుజువైతే వారిపట్ల కూడా కఠిన వైఖరిని అవలంభిస్తున్నరనే సమాచారం. అందువల్ల రాజకీయ నాయకులు కార్పొరేటర్లలో కార్యాలయాల్లో, హోటల్లో, గ్రంథాలయాల్లో వంటి పలు ప్రాంతాల్లో ఎక్కడ ఇద్దరు, ముగ్గురు కలిస్తే భూఅక్రమదారులను కమిషనర్ ఆఫ్ పోలీస్ ఈ రోజు ఎవరిని పిలుస్తారో రేపు ఎవరిని పిలుస్తారో అనే చర్చ విపరీతంగా సాగుతుంది .ఏదిఏమైనాప్పటికీ అసలుదారులకు న్యాయం జరిగడం, భూకబ్జాదారులపై చర్యలు తీసుకోవడం పట్ల ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. గతంలో కూడా అధికార పార్టీ చెందిన కార్పొరేటర్లు ప్రతిపక్ష పార్టీకి చెందిన కార్పొరేటర్‌ను సైతం విడువకుండా వారు చేసే భూ కబ్జాలను నివారించేందుకు చర్యలు చేపట్టడం పట్ల ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. కానీ గతంలో రిజిస్ట్రేషన్ అయిన తర్వాత డబ్బులు మొత్తం చెల్లిస్తామని కొంత భయానగా డబ్బులు ఇచ్చి రిజిస్ట్రేషన్ చేసుకున్న వారు లేకపోలేదు చాలా ఏళ్ళ నుండి డబ్బులు ఇవ్వాలని అడిగి విసిగి వేసారి పోయిన బాధితులు ఉన్నారని పలువురు గుసగుసలాడు కుంటున్నారు. కొంతమంది తమకు అన్యాయం జరిగిందని అసలైన భూ యజమానులు సిపి ఆఫీసులో ఫిర్యాదు చేయడం లేదు కానీ భూకబ్జా దారులు రౌడీషీటర్లు మాత్రం సిపి కి ఫిర్యాదు చేయడానికిఆసక్తి చూపుతున్నారని పలువురు అనుకుంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత పోలీస్ ఉన్నత అధికారులు నిజ నిజాలు తెలుసుకున్న తర్వాతనే చర్యలు తీసుకోవాలని, ఫిర్యాదులు చేసిన ప్రతి ఒక్కరూ బాధితులు కాదని, వారిపట్ల అప్రమత్తంగా ఉండి, నిజమైన భూమి యజమాను లకు న్యాయం చేయాలని పలువురు చర్చించుకుం టున్నారు. లేకపోతే భూకబ్జాలు చేసిన వారే ఫిర్యాదులు చేసే విధంగా రంగం సిద్ధం చేసుకుంటున్నారని వినికిడి.



ఏది ఏమైనప్పటికీ వరంగల్ పోలీస్ కమిషనర్ ఏవి రంగనాథ్ తీసుకుంటున్న చర్యల పట్ల అసలైన భూమి యజమానులకు భూములు ఇచ్చి అండగా ఉన్నందుకు పలువురు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.వరంగల్ కమిషన్ ఆఫ్ పోలీస్ ఏవి రంగనాథ్ బాధ్యతలు చేపట్టిన కొన్ని నెలల్లో ప్రజల గుండెల్లో నిలిచిపోయారు.న్యాయం జరిగిన బాధితులు ఇటీవల పాలాభిషేకాలు చేయడం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఏది ఏమైనప్పటికి మధ్యతరగతి ప్రజలు భూకబ్జాదారుల్లో ఒత్తిల్లో ఉండకుండా అసలైన భూ యజమానులు ఫిర్యాదులు చేసేటట్లు చూడాలని,అసలైన భూ యజమాన్యాలపై కక్ష సాధింపు చర్యలతో భూకబ్జాదారులు రౌడీషీటర్లు తప్పుడు ఫిర్యాదులు చేస్తున్న వారి పై పోలీస్ అధికారులు కఠినంగా వ్యవహరించి చర్యలు తీసుకోవాలని పలువురు అనుకుంటున్నారు.

పంటనష్టం నమోదు పారదర్శకంగా చేపట్టాలి
వరంగల్ జిల్లా కలెక్టర్ పి.పావీణ్య



నవతెలంగాణ-వరంగల్

అకాల వర్షం వల్ల పంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వం తరఫున నష్టపరిహారం అందించేందుకు చేస్తున్న సర్వే పారదర్శకంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ సమావేశ మందిరంలో మండల వ్యవసాయ, ఎంపీడీవోలు, పంచాయతీ సెక్రటరీలు, మండల స్టాటిస్టికల్ అధికారులతో పంట నష్ట సర్వే పైన కలెక్టర్ అత్యవసర సమావేశం ఏర్పాటు చేసి తగు సూచనలు సలహాలు అందించారు. ప్రభుత్వం ఇచ్చిన ఫార్మాట్లో జిల్లా పేరు, మండలం, గ్రామం మొత్తం పంట నష్టం ఇలా సమగ్ర వివరా లతో కూడిన సమాచారాన్ని సింగల్ డాక్యు మెంట్లో సబ్మిట్ చేయాలని చెప్పారు.రైతు ఫోన్ నెంబర్, ఆధార్, బ్యాంక్ అకౌంట్ ఐఎఫ్‌ఎస్‌సీ కోడ్, బ్రాంచ్ పేరు అన్ని సరైన పత్రాలు పొందుపరచాలన్నారు. పంటనష్టం పై ప్రత్యేక బృందాలు సర్వే చేస్తున్నట్లు చెప్పారు. కొన్నిమండలాల్లో తక్కువ నష్టంజరిగి కొన్ని మండలాల్లో ఎక్కువ నష్టం జరగవచ్చని సర్వే వేగవంతంగా జరగడానికి ఉన్న టీం లను సర్దుబాటు చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ అశ్విని తానాజీ వాకాడే, అదనపు కలెక్టర్ రెవిన్యూ శ్రీవత్సకోట, జెడిఏ ఉషాదయాల్, ముఖ్య ప్రణాళిక అధికారి జీవరత్నం, జిల్లా ఉద్యానవనశాఖ అధికారి శ్రీనివాస్‌రావు పాల్గొన్నారు.

గుండ్లపహాడ్‌లో యువతి అదృశ్యం



నవతెలంగాణ-నల్లబెల్లి

మండలంలోని గుండ్లపహాడ్‌కు చెందిన పొన్నాల కుమార్ కుమార్తె కావ్య (19) అదృశ్యమైనట్లు ఎస్ఐ సురేష్‌నాయక్ తెలిపారు. గురువారం ఎస్ఐ మాట్లాడుతూ అశోక్ కుటుంబ సభ్యులతో నర్సంపేట హాస్పిటల్‌కు ఉదయంవెళ్లి మధ్యాహ్నం వచ్చేసరికి ఇంటివద్ద కుమార్తె కనిపించక పోవడంతో ఆందోళన చెంది చుట్టుపక్కల వారిని అడిగి బంధువులకు, కావ్య స్నేహితులకు ఫోను చేసి వివరాలు తెలుసుకోక ఎవరు రాలేదు అని తెలుపడంతో పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా మిస్సింగ్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత : ఎమ్మెల్సీ సిరికొండ



నవతెలంగాణ-శాయంపేట

నేటి ఆధునిక కాలంలో ప్రతి ఒక్కరు మానసిక ఒత్తిళ్లకు గురవుతున్నారని, వాటిని అధిగమించడానికి ఆధ్యాత్మికత అలవర్చుకోవాలని, ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని మాజీ స్పీకర్, ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదన చారి అన్నారు. మండలంలోని గట్లకానీపర్తి గ్రామంలో శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని శివాలయంలో కో-ఆప్షన్ సభ్యులు గుర్రం అశోక్ సంధ్యారాణి, ఆడేపు రమేష్ సరస్వతి దంపతులు అంగరంగ వైభవంగా సీతారామ చంద్రస్వామి కళ్యాణ వేడుకలు గురువారం నిర్వహించారు. ఈ వేడుకలకు మాజీ స్పీకర్, ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి హాజరు కాగా, ఆలయ అర్చకులు గూడ వాసుదేవ మూర్తి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఆలయానికి కాంపౌండ్‌వాల్, కళ్యాణ మండపం నిర్మాణానికి నిధులు కేటాయించాలని ఎమ్మెల్సీని కోరగా స్పందించిన మధుసూదనాచారి తన నిధుల నుండి రూ.10 లక్షలు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ వంగాల నారాయణరెడ్డి, ఎంపీటీసీ బత్తిని రజని సత్యనారాయణ, పిఎసిఎస్ డైరెక్టర్ గుర్రం రామచంద్రం, తదితరులు పాల్గొన్నారు.

కూలీ కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలి
బీకేఎంయు జాతీయ కార్యవర్గ సభ్యులు వెంకట్రారాములు



నవతెలంగాణ-హన్మకొండ

రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన వ్యవసాయ కూలీల కుటుంబాలకు రూ.25 లక్షల బీమా ప్రకటించి వారికుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని బీకేఎంయు జాతీయ కార్యవర్గ సభ్యులు తాటిపాముల వెంకట్రాములు డిమాండ్ చేశారు. జిల్లాలోని శాయంపేట మండలం పత్తిపాకకు చెందిన వ్యవసాయ కూలీలు బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి చెందడం, పలువురు క్షతగాత్రులు కావడం అత్యంత బాధాకరమన్నారు. ప్రమాదంలో కాలు విరిగి వరంగల్ ఎంజీఎంలో చికిత్స పొందుతున్న పసుల బిక్షపతిని గురువారం పరామర్శించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. కూలీ పనులతో పొట్టపోసుకునే నిరుపేదలైన వ్యవసాయ కూలీ లువారి గ్రామంలో ఉపాధిలేక రేగొండ మండలం పోచంపల్లికి మిరపకాయలు ఏరడానికి ఆటోలో 14 మంది వెళ్తున్న క్రమంలో ప్రమాదానికి గు రై కొంగరి చేరా లు, దుబాసి కోమల ప్రాణాలు కోల్పోయారని పలువురు కూలీలు కాళ్లు, చేతులు విరిగి క్షతగాత్రులై ఆసుపత్రుల్లో చికిత్సపొందుతున్నారన్నారు . వ్యవ సాయ కూలీలప్రాణాలకు భద్రతలేకుండా పోయిందని ఉన్న ఊళ్లో ఉపాధి లేక ఇతరప్రాంతాలకు వెళ్తుంటే ఇలాంటి ఘటనలు అనేకం జరుగుతున్న నివారించేందుకు చర్యలు చేపట్టక పోవడం సిగ్గుచేటన్నారు.

గత సంవత్సరం ఇదేగ్రామానికి చెంది న నలుగురు కూలీలు మరణించారని అంతకుముందు ఆత్మకూరులో నలుగురు కూలీలు మరణించారని రాష్ట్రవ్యాప్తంగా ఇలాంటి దుర్ఘటనలు జరిగి కూలీల కు టుంబాలు దిక్కులేనివై పోతున్నాయని ఇప్పటికైనా ప్రభుత్వం సమగ్రమైన వ్యవసా య కార్మిక చట్టాన్ని పొందించాలన్నారు.మరణించిన కుటుంబాలకు రూ.25 లక్షలు, క్షతగాత్రులకు రూ.2లక్షల సహాయం అందించాలని భవిష్యత్తులో ఇలాం టి ఘటనలు జరగకుండా చర్యలు చేపట్టాలని వెంకట్రాములు డిమాండ్ చేశారు.

కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో వృథాగా 'భగీరథ' నీరు



నవతెలంగాణ-హసన్‌పర్తి

ప్రజాప్రతినిధుల అలక్ష్యం...అధికారుల పట్టింపులేనితనం...కాంట్రాక్టర్ నిర్లక్ష్యం ప్రజలకుశాపంగా మారింది. ప్రణాళికబద్ధమైన పనుల నిర్వహణ లేక కోట్ల రూపాయల ప్రజాధనం పాలకుల నిర్లక్ష్యం వల్ల కాంట్రాక్టర్‌ల జేబులు నిండుతున్నాయన్న ఆరోపణలకు నిదర్శనం జయగిరి రోడ్డు నిర్మాణ పనులను చూస్తే ఇట్టే అర్ధమవుతుందని ఇరు గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. హసన్‌పర్తి బస్టాండు నుంచి ఇటీవల నిర్మించిన బీటీ రోడ్డు పనులు డబుల్ స్ట్రంత్‌తో నిర్వహించినట్లు ఆర్‌అండ్‌బీ అధికారులు చెబుతున్నారు. ఆ రోడ్డు నిర్మాణ పనులుచేసి గడువుకాలం ముగియకముందే హసన్‌పర్తి నుంచి జయగిరి మీదుగా అనంతసాగర్, మడి పల్లి కుడా లేఅవుట్ వరకు రోడ్డు నిర్మాణ పనుల కోసం తిరి గి టెండర్లు వేసి బీటీరోడ్డు నిర్మాణ పనులు చేపడుతున్నట్లు సంబంధిత అధికారులు చెబుతున్నారు. అయితే గతంలో డబుల్ స్ట్రంత్‌రోడ్డు కోసం చేసిన పనులు గడువు కాలం ముగియకముందే పూర్తిగా దెబ్బతిన్నవని ప్రజలు ఆరోపిస్తున్నారు. అయినప్పటికి గతంలో నిర్మించిన డబుల్ స్ట్రంత్ పనులకు ఎటువంటి మేయింటెనెన్స్ చేయని సంబంధిత కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోకుండా తిరిగి మళ్లీ బీటీ రోడ్డు పనులకు టెండర్లు వేసి వేసిన రోడ్డుకే మళ్లీ రోడ్డు వేస్తూ కోట్ల రూపాయల ప్రజాధనం దుర్వినియోగానికి పాల్పడుతు న్న పాలకులు, అధికారుల పనితీరుపై ప్రజాగ్రహం వెల్లువెత్తుతున్నాయి. ప్రణాళికాబద్ధంగా హసన్‌ప ర్తి నుంచి జయగిరిరోడ్డు మీద నిత్యంక్రషర్, గ్రానే ట్‌లోడు లారీలు ఓవర్‌లోడుతో రాకపోకలు సాగి స్తుంటాయి. అయితే ఈ రోడ్డు వెంట దెబ్బతిన్న కల్వర్టులకు పునరుద్ధరణ పనులు చేపట్టడం లేదా నూతనంగా కల్వర్టులు నిర్మించడం చేయాల్సి ఉంది. ఇవేమి పట్టించుకోని సంబందిత ఆర్‌అండ్‌బీ అధికారు లు తూ..తూ.. మంత్రంగా బీటీ రోడ్డు పనులు చేసి చేతులు దులుపుకోవడంతో ఓవర్‌లోడ్‌తో రాకపోకలు సాగిస్తున్న క్ర షర్, గ్రానేట్ లారీలతో అనంతికాలంలోనే బీటీ రోడ్డు దెబ్బతిని ఇరుగ్రామాల ప్రజలు రాకపోకలు సాగించడానికి ఇబ్బం దులు పడుతున్నారని ఆవేధన వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండా గతంలో హసన్‌పర్తి బస్టాండులో కార్పోరేషన్ ఫండ్‌తో నాణ్యమైన సీసీరోడ్డు వేసి ఓవర్‌లోడ్ లారీలతో రోడ్డు దెబ్బతినకుండా జాగ్రత్తలు తీసుకుంటే ప్రస్తుతం టెండర్ తీ సుకున్న కాంట్రాక్టర్ నాణ్యమైన సీసీ రోడ్డును పెకిలించడం తో మిషన్ భగీరథ పైపులైన్ పూర్తిగా దెబ్బతిని తాగునీరు వృథాగాపోతోంది. అయితే ఈ తాగునీటి వృథా వల్ల నూత నంగా నిర్మిస్తున్న బీటీ రోడ్డు పనులు ముగియక ముందే తిరిగి దెబ్బతినే పరిస్థితి ఉందని స్థానికులు మండిపడుతున్నారు.

పట్టించుకోని కార్పోరేషన్ అధికారులు

కాంట్రాక్టర్ నిర్లక్ష్యపు పనులవల్ల మిషన్ భగీరథ పైపులైన్ దెబ్బతిని కోట్ల రూపాయలతో చేపడుతున్న పనులు గడువు ముగియకముందే దెబ్బతినే ప్రమాదముం దని స్థానిక ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైన మిషన్ భగీరథ పైపులైన్ ధ్వంసం చేసిన సదరు కాంట్రా క్టర్‌పై కార్పోరేషన్ అధికారులు చట్టపరమైన చర్యలు తీసుకో వాలని, అంతేకాకుండా హసన్‌పర్తి నుంచి జయగిరి వరకు పురాతన కల్వర్టులకు ఎస్టిమేషన్ వేసి కొత్త కల్వర్టులు నిర్మించాలని, ప్రస్తుతం వేస్తున్న బీటీ రోడ్డు డబుల్ స్ట్రంత్‌తో టెండర్లు వేసి నాణ్యమైన రోడ్డు వేయాలని ప్రజలు కోరుతున్నారు.

మండలంలో నకిలీ అబ్కారులు..!?

ఎవరు నిజం..? ఎవరు అబద్ధం..!
ముమ్మరంగా కొనసాగుతున్న లిక్కర్ దందా
లబోదిబోమంటున్న మందుబాబులు
ఉలుకు పలుకు లేని ఎక్సైజ్ సీఐ



నవతెలంగాణ-ఖానాపురం

రాష్ట్ర ప్రభుత్వం అబ్కారీ వ్యవస్థను పటిష్టం చేయడానికి ప్రతిష్ఠాత్మకమైన కార్యాచరణను మొదలుపెట్టి మద్యం అమ్మకాలపై నియంత్రణ కొనసాగిస్తున్న క్రమంలో మండలంలోని బెల్టు షాపుల్లో నకిలీ అబ్కారులు ఇష్టారీతిగా సోదాలు నిర్వహిస్తూ బాధిత కుటుంబ సభ్యులను అనేక ఇబ్బందులకు గురి చేస్తున్న ఘటనలు మండలంలో కోకొల్లలుగా బయటపడుతున్నాయి.వివరాల్లోకి వెళితే మండలంలో మూడు వైన్‌షాపులు ఉండగా వైన్ షాప్ నిర్వాహకులు సిండికేట్‌గా ఏర్పడి హోల్‌సేల్‌గా మద్యాన్ని విక్రయిస్తున్నారు. ప్రతి లిక్కర్ సీసాపై తమదైన శైలిలో స్టిక్కర్ వేసి క్వాటర్ సీసాపై రూ.15లు చొప్పున ఫుల్ బాటిల్‌పై రూ.60లు అదనంగా డబ్బులు దండుకుంటు మందు బాబుల జేబులకు చిల్లులు పెడుతున్న క్రమంలో మద్యంపై అదనంగా వేస్తున్న ధరలపై మందుబాబులు లబోదిబోమంటున్న మండల అబ్కారీ అధికారులు కళ్ళు మూసుకున్నట్లుగా వ్యవహరించడం మధ్యతరగతి ప్రజలను ఆలోచింపచేస్తుంది. వైన్‌షాపులు అబ్కారీ అధికారులకు అదనపు ఆదాయ వనరులుగా మారాయి.వైన్ షాపులు నిబంధనల అతిక్రమే అబ్కారీ అధికారుల జేబులు నింపుతున్నాయి. ఇదిలా ఉండగా వైన్ షాప్ నిర్వాహకులు బెల్టుషాపులో తనిఖీ నిర్వహించడానికి ప్రత్యేకమైన సిబ్బందిని ఏర్పాటు చేసుకున్నారు. వారు ప్రతి రోజు అధికారుల వలె గ్రామాల్లో బెల్టు షాపులలో తనిఖీ చేస్తూ, అబ్కారీ అధికారులకంటే ఎక్కువగా వ్యవహరిస్తున్నారు. నకిలీ అబ్కార్ల దుందుడుకు తనంతో, బెల్ట్ షాపుల నిర్వాహకులతో పాటు వైన్ షాప్‌కు వెళ్లి మద్యం కొనుగోలు చేసే వారు కూడా అనేక అగచాట్లకు గురవుతున్నారు. వైన్‌షాప్ నుండి తనిఖీ కోసం వచ్చేవారు అసలైన అబ్కారులా? లేక నర్సంపేట అబ్కారీ కార్యాలయం నుండి వచ్చేవారు అసలైన అబ్కారులా? అనే విషయం తెలియక ప్రజలు అయోమయానికి గురవుతున్నారు. వైన్ షాప్ నిర్వాహకులు ప్రత్యేక అబ్కారీ వ్యవస్థను నడిపిస్తుంటే ఇక ప్రభుత్వ అబ్కారీ అధికారులు ఉండిఎందు కు ? అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఈ తతంగమంతా ప్రతిరోజు దశ్యమాలికల కనిపిస్తున్నప్పటికీ అబ్కారీ ఉన్నతాధికా రులు మామూళ్ల మత్తు నుండి బయటికి రాకపోవడం విడ్డూరం.



నకిలీ అబ్కారీ వ్యవస్థ గురించి అధిక ధరతో లిక్కర్ దంద నిర్వహిస్తున్న విషయాలపై నర్సంపేట అబ్కారీ సీఐ ప్రభుత్వ కేటాయించిన ఫోన్‌నెంబర్‌కి స్థానిక ప్రజలు పలుసార్లు ఫోన్ చేసిన సడిచప్పుడు ఉండడం లేదని తెలి పారు. ప్రజల సమాచారం గురించి అధికారులకు ప్రత్యేక ఫోన్ నెంబర్లు కేటాయిస్తే, వారు ప్రజల సమస్యలపై స్పందించకుండా సొంత ప్రయోజనాల కోసం వాడుకుంటున్నారని ప్రజలు దుయ్యబడుతున్నారు. లిక్కర్ దంద యదేచ్ఛగా నడుస్తున్న నర్సంపేట అబ్కారీవ్యవస్థ కార్యాలయానికి పరిమితం కావడం పలు అనుమానాలకు తావిస్తోంది. మండలంలో జరుగుతున్న లిక్కర్ వ్యవహారం అబ్కారీ అధికారుల కనుసన్నల్లోనే జరుగుతుందని ప్రజలు బాహాటంగా చర్చించుకుంటున్నారు. వైన్‌షాపులు నిబంధనలకు విరుద్ధంగా నడిపిస్తున్న అబ్కారీ అధికారులు కన్నెత్తిచూసిన దాఖలు లేవు. జిల్లా యంత్రాంగం నుండి మొదలు స్థానిక అబ్కారీ అధికారుల ఎ రిస్థితి చూస్తే పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి అని స్థానికులు మనోభావన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నత అధికారులు స్పందించి నకిలీ అబ్కారీ వ్యవస్థను, అధిక ధరలకు మద్యంఅమ్మకాలను పూర్తిస్థాయిలో నియంత్రించాలని ప్రజలు వేడుకుంటున్నాను.

ఎస్సీ కమ్యూనిటీ హాల్ నిర్మాణం పూర్తయ్యేదెన్నడో..!?
పిల్లర్లకే పరిమితమైన పనులు - పట్టించుకునే వారెవరూ ?



నవతెలంగాణ-శాయంపేట

మండల కేంద్రంలోని దళిత కాలనీలో నిర్మాణం చేపడుతున్న ఎస్సీ కమ్యూనిటీ హాల్ భవన నిర్మాణం పనులు గత కొంతకాలంగా నిలిచిపోవడంతో పిల్లర్లకే పరిమితమైంది. దీని నిర్మాణం పూర్తయ్యేది ఎప్పుడో అని కాలనీవాసులు ప్రశ్నిస్తున్నారు. ఎస్సీ కార్పొరేషన్ నిధుల నుండి ఎస్సీ కమ్యూనిటీ భవనానికి రూ.25 లక్షల నిధులు మంజూరయ్యాయి. ఈ భవన నిర్మాణ పనులను వరంగల్ జిల్లా జడ్పీ చైర్‌పర్సన్ గండ్ర జ్యోతి గత రెండేళ్ల క్రితం ప్రారంభించారు. టెండర్ దక్కించుకున్న కాంట్రాక్టర్ పిల్లర్ల వరకు పనులను పూర్తిచేశారు. అప్పటినుండి ఇప్పటివరకు పనులు చేపట్టకపోవడంతో పిల్లర్లు దర్శనమిస్తున్నాయి. ఎస్సీ కమ్యూనిటీ హాల్ నిర్మాణపనులు నత్తనడకన కొనసాగుతూ ఉండడంతో, కాలనీవాసులు అసంతప్తిని వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఎస్సీ కమ్యూనిటీ భవనాన్ని త్వరగతిన పూర్తిచేసే దిశగా తగినచర్యలు తీసుకోవాలని కాలనీవాసులు కోరుతున్నారు.

త్వరితగతిన నిర్మించాలి : మారపల్లి సుధాకర్, శాయంపేట

ఎస్సీ కమ్యూనిటీ భవనాన్ని త్వరితగతిన నిర్మించాలి. పనులు మొదలుపెట్టి రెండేళ్లు దగ్గర కావస్తున్న పిల్లర్లకే పరిమితమైంది. భవన నిర్మాణం పూర్తయితే సభలు, సమావేశాలు ఏర్పాటు చేసుకోవడానికి అనుకూలంగా ఉంటుంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి సంబంధిత కాంట్రాక్టర్‌తో కమ్యూనిటీ భవన నిర్మాణం పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలి.

ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం : శ్రీలత ఏఈ, పిఆర్

శాయంపేటలో నిర్మిస్తున్న ఎస్సీ కమ్యూనిటీ భవనం పనులను కాంట్రాక్టర్ అర్ధాంతరంగా నిలిపివేశారు. పలుమార్లు పనులు చేయాలని చెప్పినప్పటికీ వినటం లేదు. ఒక లెవల్ వర్క్ చేస్తే పేమెంట్ ఇస్తామని చెప్పినప్పటికీ పట్టించుకోవడం లేదు. ఇదే విషయాన్ని ఉన్నతాధికారుల దష్టికి తీసుకెళ్లాం. వారి ఆదేశాల మేరకు నడుచుకుంటాం.

ఓరుగల్లు సాహితీ శిఖరం 'బాలకిషన్‌రావు' కన్నుమూత



నవతెలంగాణ-హనుమకొండ

ఓరుగల్లుకు చెందిన ఐదు దశాబ్దాల ప్రముఖ సాహితీవేత్త, కవి, న్యాయవాది నమిలికొండ బాల కిషన్‌రావు (73) గురువారం హన్మకొండలోని ప్రైవేట్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. రాష్ట్రవ్యాప్తంగా పరిచయం. చైతన్య సాహితి, సాంస్కృ తిక సమాఖ్య సాహితీ సమితి, పోతన విజ్ఞాన పీఠం, కాళోజీ ఫౌండేషన్ కార్యవర్గ సభ్యులుగా, రాజరాజ నరేంద్రభాషా నిలయంలో క్రియాశీల సభ్యుడిగా విశేష సే వ అందించారు.

బాలకిషన్‌రావు ప్రస్థానం

కరీంనగర్ జిల్లా పూడూ రులో నమిలికొండ నారాయణ రావు, రత్న బాయి దంపతులకు నలమలికొండ బాలకిషన్‌రావు 1950 సెప్టెంబర్ 6న జన్మించారు. ఎం ఏ, ఎల్ఎల్‌బి, పట్టభద్రుడైన బాలకిషన్ హనుమ కొండలో న్యా యవాద వృత్తి చేపట్టారు. వర్ధమాన రచయితలను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో 1982లో ప్రసారిక మాసపత్రికను నెలకొల్పారు. దీంతోపాటు ఆయన స్వీయ రచనలైన యువస్వరం (1981), అక్షర చిత్రాలు (1986), శాంతి సమత (1989) అక్షరాల్లో అనంతం (1990) అక్షర ప్రతిబింబం (2006), ప్రసారకీయ కుసు మాలు(2010), వెలువరించారు. ఓరుగల్లు సాహితీ శిఖరం నమలికొండ మరణం తెలుగు సాహితీ లోకానికి తీరనిలోటు.ఆయనకు పలువురుకవులు, రచయితలునివాళి అర్పించారు.

రూ.2 కోట్లతో బొల్లికొండ గుట్ట ఆలయానికి బీటీ రోడ్డు పనులు ప్రారంభించిన పెద్ది




నవతెలంగాణ-నెక్కొండ రూరల్


బొల్లికొండ గ్రామ ప్రజల కోరిక మేరకు నాడు ఇచ్చిన హామీతో బొల్లికొండ సీతారామాంజనేయస్వామి వారి గుట్ట వరకు రూ.2కోట్లతో బీటీ రోడ్డు మంజూరు చేయించినట్లు ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి తెలిపారు. బొల్లికొండ గుట్ట నుండి నంద్యతండా వరకు రూ.2 కోట్లతో మంజూరైన బీటీరోడ్డు నిర్మాణ పనులకు గురువారం ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వం వచ్చాక రాష్ట్రంలోని ప్రతి దేవాలయానికి మహర్దశ పట్టిందన్నారు. మారుమూల గ్రామాల్లో ఉన్న ప్రతి పురాతనమైన, చరిత్రాత్మక ఆలయాలు కూడా అభివద్ధికి నోచుకున్నాయన్నారు. నెక్కొండ మండలం బొల్లికొండ గ్రామంలోని గుట్టపై ఉన్న చారిత్రా త్మకమైన సీతారామాంజనేయ స్వామి దేవస్థానానికి వెళ్లే మార్గం సరిగ్గా లేదని భక్తులు ఎన్నో ఇబ్బందులకు పడుతున్నారని గతంలో దేవాలయాన్ని సదర్శించిన ప్పుడు స్థానిక గ్రామస్తులు నాదృష్టికి తీసుకురావడం జరిగిందన్నారు ఎమ్మెల్యే. గత పాలకులు కూడా ఈ గ్రామాన్ని, దేవాలయాన్ని పట్టించుకున్న పాపాన పోలేదనీ, ఆనాడు గ్రామస్థుల కోరిక మేరకు దేవాలయానికి వెళ్లే మార్గానికి నూతనంగా బిటి రోడ్డు మంజూరు చేయిస్తానని హామీ ఇవ్వడం జరిగిందని, గ్రామస్తుల ఇచ్చిన హామీమేరకు బొల్లికొండ గుట్ట దగ్గర నుండి నంద్య తండా వరకు రూ.2 కోట్ల వ్యయంతో నూతనంగా నిర్మించనున్న బిటి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసుకోవడం సంతోషదాయకమన్నారు. రోడ్డు పనులను త్వరితగతిన పూర్తి చేసి గ్రామ ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను సూచించారు.

ఈ కార్యక్రమంలో ఎంపీపీ జాటోత్ రమేష్, జెడ్పిటిసి సరోజన హరికిషన్, మండల పార్టీ అధ్యక్షుడు సంఘని సూరయ్య, రెడ్లవాడ సొసైటీ చైర్మన్ జలగం సంపత్‌రావు, బొల్లికొండ సర్పంచ్ శ్రీధర్ నాయక్, మాజీ వైస్ ఎంపీపీ సారంగపాణ,రాజిరెడ్డి, సోమయ్య, వీరస్వామి, గాదె భద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
4
జనగామ, మహబూబాబాద్
శుక్రవారం 31.03.2023







పదో తరగతిలో వందశాతం ఫలితాలే లక్ష్యం

సాంఘిక సంక్షేమ శాఖ డీడీ ఎర్రయ్య

నవతెలంగాణ-దంతాలపల్లి

పదో తరగతి పరీక్షల్లో వందశాతం ఫలితాలు సాధించడమే లక్ష్యంగా విద్యార్థులు సన్నద్ధం కావాలని సాంఘిక సంక్షేమ శాఖ జిల్లా డిడి ఎర్రయ్య కోరారు. స్థానిక ప్రభుత్వ గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాల వసతి గృహాన్ని బుధవారం సాయంత్రం తనిఖీ చేశారు. వసతులను పరిశీలించి విద్యార్థుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు నిర్వహిస్తున్న ప్రత్యేక తరగతులను పర్యవేక్షించారు. జిల్లా వ్యాప్తంగా 19ఆశ్రమ పాఠశాలలో 6 వసతి గృహాలు,9 కళాశాలలు ఉండగా, 843 మంది విద్యార్థులు పదో తరగతి పరీక్షలకు హాజరుకానున్నారన్నారు. విద్యార్థులకు స్టడీ మెటీరియల్, పరీక్ష ప్యాడ్లు, పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

నాగేందర్ దంపతులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే రాజయ్య



నవతెలంగాణ-లింగాలఘనపురం

స్టేషన్ నియోజకవర్గ వర్క్స్ కమిటీ చైర్మన్ బొల్లంపల్లి నాగేందర్ పెళ్లిరోజు సందర్భంగా గురువారం నాగేందర్ మాజీ ఎంపిపి వసంతరాణి దంపతులు తెలంగాణ తొలిమాజీ ఉపముఖ్యమంత్రి, ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్యని మార్యదపూర్వకంగా కలిసి ఆశీర్వాదం తీసుకోగా ఎమ్మెల్యే నాగేందర్ దంపతులను శాలువాతో సన్మానించి ఆశీర్వదించి హృదయ పూర్వక పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ గుడి వంశీధర్ రెడ్డి, కొమురవెల్లి దేవస్థానం మాజీ చైర్మన్ సంపత్, ఎంపిటిసి సిద్దులు, రాజు ,విష్ణు, శ్రీవారి ప్రజాప్రతి నిధులు, ముఖ్య నాయకులు పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

ఛలో ఢిల్లీ విజయవంతం చేయాలి

వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు సింగారపు రమేష్



నవతెలంగాణ-దేవరుప్పుల

పెరిగిన ధరలకు అనుగుణంగా గ్రామీణ జాతీయ ఉపాధి పథకంలో పని చేసే కూలీలకు రోజుకు 600 రూపాయలు ఇవ్వాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు సింగార రమేష్ డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా గురువారం మండలంలోని పలు గ్రామాల్లో ఆయన ఉపాధి కూలీలతో సమస్యలను చర్చించారు.అనంతరం కామారెడ్డి గూడెం ఉపాధి కూలీలతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. ఏప్రిల్ ఐదవ తేదీన ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద జరిగే మహాధర్న కార్యక్రమానికి ఉపాధి హామీ కూలీలు అందరూ హాజరై విజయవంతం చేయాలని కోరారు.అనంతరం మహాధర్నా గోడపత్రికను అవిష్కరించారు. కామారెడ్డి గూడెం గ్రామంలో గత సంవత్సరంగా ఉపాధి కూలీలకు పనిచేసిన డబ్బులు రాకపోవడంపై కూలీలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయంపై శుక్రవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించినట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో గోడిశాల రాములు, చింత సోమయ్య, అబ్బయ్య, విజయ, నీర్మల,పద్మ, నర్సమ్మసోమలక్ష్మి, విజయ కూలీలు పాల్గొన్నారు.

అభివృద్ధిని అడ్డుకుంటున్న సర్పంచ్



నవతెలంగాణ-దంతాలపల్లి

దంతాలపల్లి గ్రామపంచాయతీ పాలక వర్గ సమావేశాలకు పలుమార్లు హాజరు కాకుండా సర్పంచి గ్రామాభివృద్ధిని అడ్డుకుంటున్నారని వార్డు సభ్యులు సోమేశ్వర్, నాగేష్, ఉప్పలయ్య, కిషన్, శ్రవణ్, ఉపేంద్ర ఆరోపించారు. గ్రామ పంచాయతీలో బుధవారం నిర్వహించిన సమావేశానికి సర్పంచి హాజరు కాలేదని వారు ఆరోపించారు. తీర్మానాలపై సంతకాలు చేయకుండా తీర్మాన పత్రాలను వారి దగ్గర పెట్టుకొని జాప్యం చేస్తున్నారన్నారు. దీంతో గ్రామంలో అభివృద్ధి పనులు కుంటుపడుతున్నాయన్నారు. దీనికి నిదర్శనం గ్రామపంచాయతీలో వెలగని విద్యుత్ లైట్లు నిదర్శనం అన్నారు ఈ విషయాన్ని సర్పంచి సుస్మిత వద్ద నవ తెలంగాణ ప్రస్తావించగా తన సోదరి భర్త మృతితో సమావేశానికి హాజరు కావడం లేదని, ఈ విషయాన్ని వార్డు సభ్యులకు తెలియజేయమని పంచాయతీ కార్యదర్శికి సమాచారం ఇచ్చినట్లు ఆమె తెలిపారు. ఇప్పటివరకు గ్రామానికి 30 లక్షల దాంక అభివృద్ధి పనులు చేశాను నేటికీ బిల్లులు రాకపోవడంతో ఆర్థిక ఇబ్బందులతోటి పనులు చేయలేకపోతున్నానన్నారు.

సీపీఎంలో చేరిన పంపర మల్లేశం

పార్టీలోకి ఆహ్వానించిన జిల్లా కార్యదర్శి మోకు కనుకారెడ్డి



నవతెలంగాణ-జనగామ

కాంగ్రెస్ పార్టీ పద్ధతులు నచ్చక పెంబర్తి గ్రామానికి చెందిన పంపర మల్లేశం తిరిగి సిపిఎం పార్టీలోకి తిరిగి వచ్చారు. జనగాం మండలం పెంబర్తి గ్రామానికి చెందిన సిపిఎం సీనియర్ నాయకులు పంపర మల్లేశం అక్టోబర్‌లో వ్యక్తిగత కారణాల వలన కాంగ్రెస్ పార్టీలో చేరారు. కానీ కాంగ్రెస్ పార్టీ పద్ధతులు నచ్చక తిరిగి తన మాతృ సంస్థ అయిన సిపిఎం పార్టీలో రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ తమ్మినేని వీరభద్రం సమక్షంలో మార్చి 29న హైదరాబాదులో చేరడం జరిగింది. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కమిటీ మండల కమిటీ పెంబర్తి శాఖ గ్రామ కమిటీ పంపర మల్లేశంని పార్టీలోకి సాదరంగా ఆహ్వానించడం జరిగింది.ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేసే నా పార్టీలోనే ఉంటే నాకు గర్వంగా ఉంటుందని సుమారు 45 సంవత్సరాలు పాటు మున్సిపాలటీలో పని చేయడం జరిగిందని పంపర మల్లేష్ సందర్భంగా అన్నారు. నాకు పార్టీలో తిరిగి అవకాశం కల్పించిన పార్టీ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి ఎం.కనుకారెడ్డి మాట్లాడుతూ జనగామ ప్రాంతంలో గత 70 సంవత్సరాలుగా ఈ ప్రాంత ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం రాజీలేని పోరాటాల నిర్వహిస్తున్న పార్టీ సిపిఎం తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారసత్వాన్ని ముందుకు తీసుకెళుతున్న అన్నారు.జనగామ జిల్లాలో రైతులు కార్మికులు కర్షకులు వృత్తిదారులు మహిళలు యువకులు విద్యార్థులు మైనార్టీల హక్కుల కోసం నిరంతరం పోరాటం చేస్తున్న పార్టీ సీపీఎం అన్నారు.దేశంలో సమ సమాజం స్థాపించేంతవరకు ఎర్రజెండా ఉంటుందన్నారు. దేశంలో బిజెపి పాలన ప్రజలకు శాపంగా మారిందన్నారు. కోటీశ్వరులకు వరంగా నరేంద్ర మోడీ పాలన కొనసాగుతుంది అన్నారు.నరేంద్ర మోడీ అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను తిప్పి కొట్టడం కోసం దేశవ్యాప్తంగా సిపిఎం రాజీలేని పోరాటాలు చేస్తుందన్నారు. భవిష్యత్తులో దేశ అభివృద్ధి కోసం జరిగే ఉద్యమాల్లో యువతి యువకులు అన్ని వర్గాల ప్రజలు భాగస్వామ్యం కావాలని పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సాంబరాజు యాదగిరి, మండల కార్యదర్శి బోడ నరేందర్, జిల్లా కమిటీ సభ్యులు పి ఉపేందర్,పెంబర్తి గ్రామ నాయకులు బొడ్డు, వెంకటేష్, ఎంటుక ఆంజనేయులు, సిహెచ్.పరశురాములు, నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

ట్యాంకర్లతో నీరు సరఫరా

'నవతెలంగాణ' ఎఫెక్ట్

నవతెలంగాణ-గార్ల

పట్టణంలో మంచినీటి సమస్యను పరిష్కరించాలి' అనే శీర్షికతో గురువారం 'నవతెలంగాణ' పత్రికలో ప్రచురితమైన కథనం పై పంచాయతీ పాలకవర్గం ఎట్టకేలకు స్పందించి ట్యాంకర్ల ద్వారా మంచి నీటిని సరఫరా చేశారు. పట్టణంలోని దంపకం బజార్, పుట్టకోట బజార్‌లో గత నాలుగు రోజులుగా మిషన్ భగీరథ నీరు,గ్రామ పంచాయతీ పంపుల ద్వారా మంచి నీరు సరఫరా కాకపోవడంతో నీటి సమస్యతో పట్టణ ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. వేసవి కాలం కాబట్టి నీటి సమస్యను పంచాయతీ అధికారులు త్వరగా పరిష్కరించాలని, ఈ లోగా ప్రజలకు సరిపడా నీటిని ట్యాంకర్ల ద్వారా గ్రామ పంచాయతీ అధ్వర్యంలో అందించాలని ప్రజలు కోరుతున్నారు.ప్రజల నీటి సమస్యను అధికారుల దృష్టికి తీసుక వెళ్ళిన 'నవతెలంగాణ' పత్రికకు,నీటిని ట్యాంకర్ల ద్వారా సరఫరా చేసిన పాలక వర్గానికి, పంచాయతీ అధికారులకు పట్టణ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.



ఘనంగా సీతారాముల కళ్యాణం









నవతెలంగాణ-నర్మెట్ట

అంగరంగ వైభవంగా సీతారాముల కళ్యాణంన్ని ఘనంగా నిర్వహించారు. నర్మెట్ట మండల కేంద్రంతో పాటు హనుమంతపూర్, మచ్చుపహాడ్, వెల్దండ, అమ్మపురం, గ్రామాల్లో శ్రీ సీతా రాముల కల్యాణంన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్లు రామిని శివరాజు, సర్పంచుల పోరం అధ్యక్షుడు కమలాకర్ రెడ్డి, వెంకట రమణ రెడ్డి, జగన్మోహన్, బిఆర్ఎస్ జిల్లా నాయకులు నర్మెట్ట తరిగొప్పుల మండలా కన్వీనర్ పెద్ది రాజిరెడ్డి మాజీ సర్పంచ్ భూక్య జయరాం, ఆలయ అర్చకులు ప్రయాగ నాగభూషణం శర్మ, బైరగొని రాజు, గుండేటి నాగపూరి రాజు, బైరగొని మల్లేష్, భక్తులు రామిని రాజు, అన్నదానం దాత రాపర్తి వేణు పాల్గొన్నారు

తరిగొప్పుల : శ్రీరామనవమి సందర్భంగా మండల కేంద్రంతో పాటు పలు గ్రామాలలో అంగరంగ వైభవంగా భక్తి శ్రద్ధలతో శ్రీ సీతారాముల కళ్యాణం వేడుకగా ప్రముఖుల సమక్షంలో గురువారం జరుపుకున్నారు. మండల పరిధిలోని అక్క రాజు పల్లి గ్రామంలో సర్పంచ్ అమీర్ శెట్టి వీరేందర్ ఆధ్వర్యంలో సీతారాముల కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించగా ఇట్టి కళ్యాణానికి గ్రామానికి చెందిన మాజీ ఉప సర్పంచ్నాగబండి ఉమా, నరసింహ, రాములు స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించగా, రెయిన్బో యూత్ అసోసియేషన్ తరపున కళ్యాణ మండపం ఏర్పాటు చేయించి కళ్యాణం జరిపించారు. అనంతరం దాతల సహాయంతో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

బబ్బూరి శ్రీకాంత్ గౌడ్ సారథ్యంలో వైభవంగా సీతారాముల కళ్యాణ మహోత్సవం

దేవరుప్పుల : శ్రీరామ నవమి పురస్కరించుకొని పెద్ద మడూరు గ్రామంలో సీతారాముల కల్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా కొనసాగింది. గ్రామానికి చెందిన యువ నాయకుడు బబ్బూరి రమా శ్రీకాంత్ గౌడ్ దంపతులు కళ్యాణ మహోత్సవం సందర్భంగా ఉత్సవమూర్తులకు పుస్తె మట్టెలు, గుడికి సర్వాంగ సుందరంగా రంగులు భక్తజనానికి మహా అన్నదానం, మైక్‌సెట్‌లు బహుకరించడం జరిగింది. వారి సారాధ్యంలో వధూవరులుగా కారుపోతుల సత్తయ్య బండారి రాములు దంపతులు కూర్చోగా ఆలయ అర్చకుడు మూటకొండూరు శ్రీనివాస్ శర్మ వేదమంత్రోత్సవాల మధ్య ఉత్సవ కళ్యాణమూర్తులను ఊరేగింపు చేసి లక్ష్మణ సమేత సీతారాములను కళ్యాణ వేదిక పైకి తీసుకువచ్చి కళ్యాణ వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు. అనంతరం భక్తులు అన్నదానాన్ని స్వీకరించారు. కార్యక్రమంలో గ్రామసర్పంచ్ ఆకవరం సృజనా పెద్దారెడ్డి, ఉప సర్పంచ్ మానుపాటి వెంకటేష్, మండల టిఆర్ఎస్ పార్టీ నాయకులు నల్ల ఉమేష్, ఆలయ కమిటీ మెంబర్స్ బబ్బూరి నాగరాజు గౌడ్, కారుపోతుల శ్రీనివాస్ గౌడ్, దుబ్బ రాజశేఖర్ గౌడ్, నల్ల ఉమేష్,నాయకపు శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

మానుకోటలో కళ్యాణం మహోత్సవ వేడుక

మహబూబాబాద్ : పట్టణంలో గాంధీ పార్క్ ఎదురుగా శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవ వేడుక ఘనంగా నిర్వహించారు.గురువారం శ్రీరామనవమి సందర్భంగా మహబూబాబాద్ పట్టణంలోని రామాలయం వద్ద నిర్వహించిన శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవానికి పట్టణ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ముందుగా సీతారాముల విగ్రహాలను రామాలయం నుండి నెహ్రూ సెంటర్ మీదుగా ఊరేగింపు నిర్వహించారు. భక్తులకు అన్నదానం పప్పు ప్రసాదం, పానీయం, మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి సత్యవతి రాథోడ్, ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ సతీమణి డా.సీతామహాలక్ష్మీ, ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్ రావు,మున్సిపల్ చైర్మన్ డా.పాల్వాయి రాంమోహన్ రెడ్డి, కౌన్సిలర్లు ఎండి ఫరీద్, మార్నేని వెంకన్న మారినేని రఘు, డా.అనిల్ గుప్తా, బోనాగిరి గంగాధర్, మాలె నాగేశ్వరరావు, గద్దె రవి, యాళ్ల మురళీధర్ రెడ్డి, గుండా రాజశేఖర్, నాయిని రంజిత్, చిట్యాల జనార్దన్, పట్టణ వార్డు కౌన్సిలర్లు, బీఆర్ఎస్ నాయకులు, ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

బయ్యారం : మండలంలో శ్రీరామ నవమి వేడుకలు గురువారం మండల కేంద్రంలోని శ్రీ శ్రీ కోదండ రామస్వామి ఆలయంతో పాటు, పలు గ్రామాల్లోని రామాలయాల్లో ఘనంగా జరిగాయి. ఉదయమే మంగళ వాయిద్యాలు, గ్రామ పెద్దలు పల్లకీలో స్వామి వారి విగ్రహాలను ఊరేగింపుగా వెళ్లి సీతారాములకు మంగళ స్నానాలు చేయించి పట్టువస్త్రాలు కట్టి వేద మంత్రాలు, మంగళవాయుద్యాల నడుమ సీతారాముల కళ్యాణం వైభవంగా జరిగింది. పలు ఆలయాల నిర్వాహకులు భక్తులకు పులిహోర, బెల్లం పానకం ఇచ్చారు. పలు గ్రామాల్లో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

కేసముద్రం రూరల్ : కేసముద్రం మండలంలోని తాళ్ల పూస పల్లి, కలవల, కోరుకొండ పల్లి, ఉప్పరపల్లి, కేసముద్రం విలేజ్, గ్రామాలలో శ్రీ సీతారామ వారి కళ్యాణం ఘనంగా నిర్వహించడం జరిగింది. శ్రీరామనవమి సందర్భంగా తాళ్ల పూసపల్లి గ్రామంలో సీత, రాముడు, లక్ష్మణ ఉత్సవ విగ్రహాలను పంచలోహాలతో తయారు చేయించి కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు.తాళ్లపూసపల్లి గ్రామ సర్పంచ్ రావుల విజిత రవిచంద్ర రెడ్డి, కలువల గ్రామ సర్పంచ్ గంట సంజీవరెడ్డి, ఎంపీటీసీ గంట అశోక్ రెడ్డి, కోరుకొండ పల్లి గ్రామ వాస్తవ్యులు మహబూబాబాద్ మున్సిపల్ చైర్పర్సన్ పాల్వాయి రామ్మోహన్ రెడ్డి, కోరుకొండపల్లి గ్రామంలో కళ్యాణ మహోత్సవంలో ఉప్పరపల్లి శ్రీ శివరామగిరి క్షేత్రంలో సీతారామ కళ్యాణం గుడి ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు. గ్రామ ఇంచార్జి సర్పంచ్ ఎలబోయిన సారయ్య, గట్టు ఉపేందర్, పల్లె వీరస్వామి, బండారు వెంకన్న, అరిగే విజేందర్, ఎసల్ల సత్యనారాయణ, భక్తులు పాల్గొన్నారు.

ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు మచ్చ సురేష్ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు

తొర్రూరు : డివిజన్ కేంద్రంలోని పార్టీ మీద శ్రీ సీతా రామ మందిరంలో గురువారం తొర్రూరు చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు మచ్చా సురేష్, సీతారామ భక్తమండలి ఆధ్వర్యంలో సీతారామ కళ్యాణోత్సవం ఘనంగా నిర్వహించారు. ఆలయాన్ని అందంగా విద్యుద్దీపాలు, పూలతో అలంకరించారు.మండపం వేసి శ్రీ సీతారాముల కల్యాణం కనుల పండువగా నిర్వహించారు. ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఆధ్వర్యంలో భారీగా చలువ పందిళ్ల వేసి, ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. వేడుకలను తిలకించేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చారు. ఆలయ అర్చకులు కొల్లా వజ్జుల రమేష్ శర్మ బృందం ఆధ్వర్యంలో ఉదయం 10గంటల నుంచి కల్యాణ వేడుకలు ప్రారంభమయ్యాయి. ముందుగా హెూమం, తర్వాత ఎదుర్కోళ్లు నిర్వహించారు. తెల్లవారుజామున అర్చకులు స్వామివారికి సుప్రభాతసేవ నిర్వహించారు. అనంతరం నివేదన, మూలవరులకు అభిషేకం చేశారు. మంగళాశాసనాలు పఠించారు. భక్తుల కోలాహలం నడుమ ఉత్సవమూర్తులను ఊరేగింపుగా తీసుకొచ్చారు. కల్యాణ పీఠంపై ఉత్సవమూర్తులను ప్రతిష్ఠింపజేసి రామయ్య గుణగణాలు, సీతమ్మ అణకువ, అందచందాలను వర్ణించారు. భక్త రామదాసు సీతారాముల కోసం చేయించిన ఆభరణాలు, ఆలయ క్షేత్రప్రాశస్త్యం, కల్యాణ మహోత్సవ విశిష్టతను భక్తులకు వివరించారు. భక్తుల హర్షధ్వానాల మధ్యాహ్నం 12 గంటలకు అభిజిత్ ముహూర్తాన అర్చకులు సీతారాముల శిరస్సులపై జీలకర్ర బెల్లం ఉంచారు. సీతమ్మ మాంగల్యధారణ ఘట్టాన్ని చూసి భక్తులు తరించారు. మధ్యాహ్నం 2గంటల వరకు వేడుకలు జరిగాయి. భారీ సంఖ్యలో భక్తులు హాజరై కల్యాణ మూర్తులను దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు మచ్చా సురేష్, ప్రధాన కార్యదర్శి బోనగిరి శంకర్, కోశాధికారి శ్రీనివాస్, సత్యనారాయణ, చక్రపాణి,బిజ్జాల నారాయణ,బిజాల కృష్ణమూర్తి, పంజాల ఉపేందర్, వెంకటేశ్వరరావు, సంకటాల సోమేశ్వరరావు, గంజి విజయ పాల్ రెడ్డి, ఉప్పల నాగేశ్వరరావు, దొడ్డ రఘు, దామెర సరేష్, రేగూరి శ్రీనివాస్, శ్రీధర్, మచ్చ లక్ష్మయ్య నాగన్న, ఇమ్మడి రాంబాబు, చంద్రమౌళి, కృష్ణమూర్తి, కార్యవర్గ సభ్యులు, పుర ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

మరిపెడ : మండలంలోని తండ ధర్మారం గ్రామంలో గురువారం నిర్వహించిన శ్రీరామనవమి వేడుకలలో మరిపెడ ఎంపీపీ గుగులోతు అరుణ రాంబాబు, మాజీ ఎంపీపీ వెంకన్నతో కలిసి పాల్గొన్నారు. శ్రీ అభయాంజనేయ స్వామి వారి ఆలయంలో సీతారాముల కళ్యాణం పురోహితుని వేద మంత్రాల నడుమ విచ్చేసిన భక్తుల సమక్షంలో కళ్యాణం ఘనంగా జరిపించారు. అనంతరం తండ ధర్మారం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన మహా అన్నదాన కార్యక్రమాన్ని ఎంపీపీ అరుణ రాంబాబు, మాజీ ఎంపీపీ వెంకన్నతో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ లక్ష్మి లక్పతి,మాజీ సర్పంచ్ బాబు నాయక్,బాలకిషన్ గ్రామ పెద్దలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

కమనీయం...రాములోరి కళ్యాణం !

బచ్చన్నపేట : శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణం అంగరంగ వైభవంగా మండల కేంద్రంతో పాటు గ్రామాలలో గురువారం స్వాముల వారికి పట్టు వస్త్రాలు సమర్పించిన తర్వాత ఘనంగా నిర్వహించిన పూజా కార్యక్రమంలో మండల ప్రజలు, మరియు ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో ఎల్లవేళలా ఆ ఆదర్శ దంపతులు దీవెనలతో ఆనందంగా ఉండాలని కోరుకున్నారు. మండలంలోని చెన్నకేశవ ఆలయంలో, భక్త మార్కండేయ ఆలయంలో, పోచన్నపేటలో, ఎద్దుగూడెం ఆంజనేయస్వామి ఆలయంలో సీతారాముల కళ్యాణం ఘనంగానిర్వహించారు.ఆయా గ్రామాలలోని భక్తులు పాల్గొని స్వామివార్ల దీవెనలు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో కొత్తపల్లి రాజమౌళి దంపతులు, భక్త మార్కండేయ ఆలయంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ప్రభుత్వం తరుపున పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించిన ఎమ్మెల్యే

లింగాలఘనపురం : ఆలయ అర్చకులు వేదపండితల మంత్రోచరణతో పులకించిన వీరాచల క్షేత్రంలో శ్రీ సీతారాముల కళ్యాణం కమనీయం, రమనీయంగా కనుల పండగ అంగరంగ వైభవంగా గురువారం జరిగింది. మండలంలోని జీడికల్ గ్రామంలోని దేవస్థానం కళ్యాణమండపం(వీరాచల క్షేత్రం) నందు శ్రీరామనవమి సందర్భంగా నిర్వహించిన వీరాచల జీడికంటి శ్రీరామచంద్రస్వామి వారి కళ్యాణ మహోత్సవం కార్యక్రమానికి ఎమ్మెల్యే రాజయ్య ముఖ్య అతిథిగా హాజరై రాష్ట్ర ప్రభుత్వం తరుపున స్వామి వారికి ముత్యాల తలంబ్రాలు, పట్టు వస్త్రాలు సమర్పించారు. వేదపండితుల పండిత బృందం కళ్యాణమహోత్సవం నిర్వహించారు. వేద పండితుల ఆధ్వర్యంలో 86 మంది పుణ్యదంపతుల సమక్షంలో సుమారు మూడు గంటల పాటు శాస్త్రోక్తంగా కళ్యాణం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజయ్యకి జీడికల్ దేవస్థానానికి చేరుకోగా ఆలయ అర్చకులు తీరు మట్టం చుట్టి వేదపండితుల, పురోహితుల వేద మంత్రోచ్చారణలతో పూర్ణకుంభంతో ఘనస్వాగతం పలికారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ మండలంలోని ఎంతో మహిమాన్వితమైన ప్రసిద్ధి చెందిన జీడికల్ శ్రీ వీరాచల జీడికంటి శ్రీరామచంద్ర స్వామి వారి దేవస్థాన అభివృద్ధికై కృషిచేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని ఎంపీపీ చిట్ల జయశ్రీ ఉపేందర్ రెడ్డి, జడ్పీటీసీ గుడి వంశీధర్ రెడ్డి, ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ మధు, మండల పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్, సర్పంచులు రాజు,గణపతి, ఎంపిటిసిలు మార్కెట్ డైరెక్టర్ ఆంజనేయులు, ముఖ్యనాయకులు భాగ్యలక్ష్మి విష్ణు, శ్రీవారి, పార్టీ శ్రేణులు, ఆలయ అర్చకులు, వేదపండితులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

రఘునాథపల్లి : శ్రీరామ నవమి పర్వదినాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలోని దొడ్డు గుట్ట దగ్గర వెలసిన శ్రీ అయోధ్య రామస్వామి దేవాలయం వద్ద గురువారం ఆలయ ప్రధాన ధర్మ కర్తలైన పాశం నిరంజన్, పాశం దయాకర్, పాశం రాజేంద్ర ప్రసాద్ ఆధ్వర్యంలో వేద పండితులైన సంతోష్, పెండిపోలు శ్రీనివాస్ వేద మంత్రోచ్చారణల నడుమ శ్రీ సీతారాముల వారి కళ్యాణ మహోత్సవాన్ని అత్యంత వైభవోపేతంగా నిర్వహించడం జరిగింది. రఘునాథపల్లి గ్రామపంచాయతీ తరపున సర్పంచ్ పోకల శివకుమార్-లావణ్య దంపతులు, ఎంపీటీసీ పెర్నె ఉష-రవితో కలిసి స్వామివారికి పట్టు వస్త్రాలు, పుస్తెలు మట్టెలు సమర్పించి పూజ కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని తిలకించడానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. తదనంతరం పెద్ద ఎత్తున భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. స్వామి వారి కల్యాణాన్ని తిలకించేందుకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా గ్రామ పంచాయతీ తరుపున సర్పంచ్ పోకల శివకుమార్ ఆలయం వద్ద ఏర్పాట్లతో పాటు, బస్సు సౌకర్యం, తాగడానికి మంచి నీరు ఏర్పాటు చేయడం జరిగింది. స్వామివారి కల్యాణానికి వచ్చిన భక్తులు దేవాలయం వద్ద చేసిన ఏర్పాట్ల పట్ల సంతృప్తి వ్యక్తం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో జడ్పిటిసి బొల్లం మణికంఠ (అజయ్) ఎంపీపీ మేకల వరలక్ష్మీ నరేందర్, రఘునాథపల్లి సబ్ ఇన్స్పెక్టర్ ఎస్ వీరేందర్ దంపతులు, శ్రీ మహాదేవ స్వామి ఆలయ చైర్మన్ కూరెల్లి ఉపేందర్, గ్రామ ఉపసర్పంచ్ యాద రాములు, వార్డు మెంబర్స్ నీలం వాసు, చీమలపాటి రామారావు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి ఎడ్ల మల్లేష్, టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు బొక్క రామచంద్రయ్య (చంద్రబాబు), బీజేపీ నియోజకవర్గ నాయకుడు సాయి రెడ్డి విజయ్ భాస్కర్ రెడ్డి, టిఆర్ఎస్ పార్టీ నాయకుడు జెరిపోతుల మహేందర్, పోరెడ్డి రాఘవ రెడ్డి, దుబ్బాక యాదగిరి, పోరండ్ల శ్రీకాంత్,ఓరుగంటి శంకర్ లింగం తదితరులు పాల్గొన్నారు.

తొర్రూర్ రూరల్ : మండలంలోని మాటేడు, పోలేపల్లి వివిధ గ్రామాలలో వేణుగోపాలస్వామి, రామలింగేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో గురువారం శ్రీరామనవమి వేడుకలు వైభవంగా నిర్వహించారు.ఆలయాన్ని అందంగా విద్యుద్దీపాలు, పూలతో అలంకరించారు.మండపం వేసి శ్రీ సీతారాముల కల్యాణం కనుల పండువగా నిర్వహించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో చలువ పందిళ్ల వేసి, ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. వేడుకలను తిలకించేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చారు. ఆలయ అర్చకులు కొల్లా వజ్జుల రాధా కృష్ణ, దేవేంద్రాచారి బృందం ఆధ్వర్యంలో ఉదయం 10గంటల నుంచి కల్యాణ వేడుకలు ప్రారంభమయ్యాయి. ముందుగా హెూమం, తర్వాత ఎదుర్కోళ్లు నిర్వహించారు. తెల్లవారుజామున అర్చకులు స్వామివారికి సుప్రభాతసేవ నిర్వహించారు. అనంతరం నివేదన, మూలవరులకు అభిషేకం చేశారు. మంగళాశాసనాలు పఠించారు. భక్తుల కోలాహలం నడుమ ఉత్సవమూర్తులను ఊరేగింపుగా తీసుకొచ్చారు. కల్యాణ పీఠంపై ఉత్సవమూర్తులను ప్రతిష్ఠింపజేసి.. రామయ్య గుణగణాలు, సీతమ్మ అణకువ, అందచందాలను వర్ణించారు. భక్త రామదాసు సీతారాముల కోసం చేయించిన ఆభరణాలు, ఆలయ క్షేత్రప్రాశస్త్యం, కల్యాణ మహోత్సవ విశిష్టతను భక్తులకు వివరించారు. భక్తుల హర్షధ్వానాల మధ్యాహ్నం 12 గంటలకు అభిజిత్ ముహూర్తాన అర్చకులు సీతారాముల శిరస్సులపై జీలకర్ర బెల్లం ఉంచారు. సీతమ్మ మాంగల్యధారణ ఘట్టాన్ని చూసి భక్తులు తరించారు. మధ్యాహ్నం 2గంటల వరకు వేడుకలు జరిగాయి. భారీ సంఖ్యలో భక్తులు హాజరయ్యారు.తీర్థ ప్రసాద వితరణ, మహాన్నదానంతో కార్యక్రమాలు ముగిశాయి.ఈ కార్యక్రమంలో సర్పంచ్ వల్లపు శోభ యాకయ్య, పోలేపల్లి గ్రామ సర్పంచ్ పందుల యాకయ్య, ఏఎంసీ చైర్ పర్సన్ వసుమర్తి శాంతా, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పసుమర్తి సీతారాములు,ఉప సర్పంచ్ పినాకపాణి,ఆలయ కమిటీ ప్రతినిధులు సముద్రాల శ్రీనివాస్, కల్వకొలను ప్రవీణ్ రాజు, కల్వకొలను జనార్దన్ రాజు, లేగల కొంరారెడ్డి,లేగల వెంకట్ రెడ్డి, దీకొండ బిక్షపతి, కల్వకొలను సురేందర్ రాజు, తాళ్ల మల్లయ్య, ఎర్ర అంజయ్యమదార్, నరసింహ రెడ్డి, ఆలయ ఈవో వేణుగోపాల్, కవిత తదితరులు పాల్గొన్నారు.

ప్రజల కోసం పనిచేసే పార్టీ కాంగ్రెస్
ఏఐసీసీ నాయకులు డా. బోల్లేపల్లి క్రిష్ణ

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

నిత్యం ప్రజల కోసం పనిచేసే ఏకైక పార్టీ కాంగ్రెస్ అని ఏఐసీసీనాయకులు, ఎస్ఎస్కే వైద్య సంస్థల అధినేత, ప్రముఖ గుండె వైద్య నిపుణులు, డా. బోల్లేపల్లి క్రిష్ణ అన్నారు. గురువారం మండలంలో తాటికొండ గ్రామంలో శ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ దూదిపాల నరేందర్ రెడ్డి, సీనియర్ నాయకులు బేతి రత్నాకర్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు ఎడమ కట్టమల్లు, జిల్లా ఓబీసీ కోఆర్డినేటర్ చల్లా తిరుపతి, యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి కోరుకొప్పుల మధు గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ గుండె యాదగిరి, గూడెల్లి యాదగిరి, మారపాక శ్రీనివాస్, మెరుగు రాజయ్య, భూక్య చంద్రు నాయక్, పులిగిళ్ళ రాజయ్య, తదితరులు పాల్గొన్నారు.

కన్నుల పండువగా సీతారామ కళ్యాణం

కన్నుల పండువగా సీతారామ కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. చిల్పూర్ మండలం పల్లగుట్ట గ్రామంలో శ్రీ బుగులు వెంకటేశ్వర ఆలయ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు, కిరణ్మయి దంపతుల ఆధ్వర్యంలో వైభవంగా శ్రీరామ చంద్రుడి కళ్యాణ మహోత్సవానికి భక్త జన ప్రవాహం ఉప్పొంగింది.అర్చకులు, వేదపండితుల వేదమంత్రాలతో అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే రాజయ్య హాజరై, సీఎం కేసీఆర్ వచ్చాక దేవాలయాలకు పూర్వవైభవం తీసుకొస్తున్నారని, ప్రజలకు మేలు కల్గే విధంగా అనేక సంక్షేమ అభివృద్ధి పనులు జరుగుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆఫీస్ ఇంచార్జీ ఆకుల కుమార్, డైరెక్టర్లు శ్యాం రెడ్డి, రంగు హరీష్, వేల్పుల గట్టేష్, ఉప సర్పంచ్ బత్తిని శ్రీను, కారోబార్ జీడి ఆనందం, తదితరులు పాల్గొన్నారు.

గార్ల : శ్రీ రామ నవమి వేడుకలను మండల వ్యాప్తంగా ప్రజాప్రతినిధులు,గ్రామపెద్దలు, భక్తులు గురువారం కన్నుల పండువగా అంగరంగ వైభవంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో సర్పంచ్ అజ్మీర బన్సీలాల్, పర్చూరి కుటుంబరావు దంపతులు, అంజనేయ స్వామి ఆలయంలో అర్యవైశ్య వర్తకులు, పుట్ట కోటలోని రామాలయం, అంబేద్కర్‌నగర్‌లో, పినిరెడ్డిగూడెం అంజనేయ స్వామి ఆలయంలో, సీతంపేటలోని రామాలయంలో, చిన్న కిష్టాపురం, ముల్కనూరు, పెద్ద కిష్టాపురం, గోపాలపురం అంజనేయ స్వామి ఆలయంలో,మర్రిగూడెం, పోచారం, కోట్యానాయక్ తండా, ముత్తితండా, పుల్లూరు, రాజు తండ, బుద్దారం, రాంపురం, మద్దివంచ, శేరిపురం, బాలాజీ తండా అయా గ్రామాలలో పండితుల వేదమంత్రాల నడుమ, మేళతాళాలతో,భక్తుల కోలాహలం నడుమ కోదండ రామస్వామి-సీతా దేవి దంపతులకు కళ్యాణ మహోత్సవ వేడుకలను వైభవంగా నిర్వహించారు. అనంతరం వివిధ గ్రామాలలో భక్తుల సహకారంతో ఏర్పాటు చేసిన అన్నసంతర్పణ కార్యక్రమంలో భక్తులు, గ్రామ పెద్దలు పాల్గొని స్వామి వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.ఈ కళ్యాణ మహోత్సవం వేడుకలలో అయా పంచాయతీల సర్పంచ్‌లు, ఎంపిటీసిలు, ఉప సర్పంచ్‌లు, గ్రామ పెద్దలు, యూత్ సభ్యులు, భక్తులు, ప్రముఖులు తదితరులు ఉన్నారు.

చేతి పంపుకు తక్షణమే మరమ్మత్తులు చేపట్టాలి

నవతెలంగాణ-గార్ల

పట్టణ కేంద్రంలోని పుట్టకోట బజారులో మరమ్మత్తులకు గురైన చేతి పంపుకు తక్షణమే మరమ్మత్తులు చేయించాలని పుట్ట కోట బజార్‌కు చెందిన ప్రజలు పంచాయతీ పాలక వర్గాన్ని, పంచాయతీ అధికారులను కోరుతున్నారు.గత సంవత్సరం కాలంగా మరమ్మత్తులకు గురైన చేతి పంపును పట్టించుకోకపోవడం పంచాయతీ పాలనకు నిదర్శనంగా చెప్పవచ్చు. దశాబ్ద కాలం క్రితం జడ్పీ నిధుల సహకారంతో నిర్మించిన ఈ చేతి పంపు పుట్టకోట బజార్ మొత్తానికి చెందిన ఇండ్లకు సరిపడా నీటిని అందించిందని ఇప్పుడు మరమ్మత్తులకుగురై నిరుపయోగంగా ఉన్న పట్టించుకునే నాథుడే కరువైనాడని మహిళలు,ప్రజలు అరోపిస్తున్నారు.వేసవి కాలంలో మంచినీటి ఎద్దడి నివారణకు అధికారులు,ప్రజాప్రతినిధులు ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా అధికారులు ఎన్ని సార్లు చెప్పిన వాటిని అమలు చేయడంలో పంచాయతీ పాలకవర్గం, అధికారులు విఫలం అవుతున్నారనే విమర్శలు పట్టణ ప్రజల నుండి వినిపిస్తున్నాయి.గ్రామ పంచాయతీ నిధుల నుండి స్థానికంగా ఉన్న నీటి సమస్యను పరిష్కరించడానికి కొంతమేరకు నిధులు ఖర్చు చేయాలనే ప్రభుత్వ నిబంధనలు ఉన్నప్పటికీ వాటిని ఖర్చు చేయడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఒకవైపు తీవ్రమైన వేసవి కాలం సమీపిస్తుందని, మరోవైపు భూగర్భ జలాలు అడుగంటి పోవడం వంటి సమస్య తరుముతూ వస్తుంది. ఈ క్రమంలో గత అయిదు రోజులుగా అటు మిషన్ భగీరథ నీరు, ఇటు పంచాయతీ నుండి పంపు నీరు రాక ఈ ప్రాంత ప్రజలు నీటికి కట కట లాడుతున్నారు. నీటిని సంవృద్ధిగా అందించే ఇలాంటి నీటి వనరులు అందించే చేతి పంపును రిపేర్ చేయించకపోవడం నీటి సమస్య పట్ల పాలక వర్గానికి ఉన్న శ్రద్ధను తెలుపుతుందని పలువురు అభిప్రాయపడుతున్నారు.మిషన్ భగీరథ నీటి సరఫరా పై నమ్మకంతో ఇలాంటి స్థానిక నీటి వనరులను పట్టించుకోకపోవడం వలన ఇప్పుడు ఈ ప్రాంత ప్రజల నీటి కష్టాలు వర్ణనాతీతంగా ఉన్నాయి.నీటి సమస్య మరింత తీవ్రం కాకముందే అధికారులు, పాలకులు స్పందించి పట్టణంలో మరమ్మత్తులకు గురైన చేతి పంపులను యుద్ధ ప్రాతిపాదికన మరమ్మత్తులు చేయించి వినియోగంలోకి తీసుక వచ్చి ప్రజల నీటి కష్టాలను తీర్చాలని కోరుతున్నారు.ఈ విషయమై పంచాయతీ కార్యదర్శి కుమారస్వామిని వివరణ కోరగా సర్పంచ్ దృష్టికి తీసుక వెళ్ళి మరమ్మత్తులకు గురైన బోరులను పరిశీలించి మరమ్మత్తులు చేయించడానికి కృషి చేస్తామని చెప్పారు.





అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక



5

జయశంకర్-భూపలపల్లి, ములుగు, జనగామ

శుక్రవారం 31 మార్చి 2023



ఆయుష్మాన్ భారత్ తో

విలువైన వైద్య సేవలు

నవతెలంగాణ-దుగ్గొండి

ఆయుష్మాన్ భారత్, ఆరోగ్యశ్రీ పథకాల క్రింద తెల్ల రేషన్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరికి రూ. 5 లక్షల వరకు విలువైన వైద్య సేవలు అందించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కసరత్తు ముమ్మరం చేస్తున్నాయి. రాష్ట్రంలో ఆరోగ్యశ్రీ కింద రూ. 2 లక్షల వరకు వైద్య సేవలు అందేవి. ఆయుష్మాన్ భారత్, రాష్ట్రంలో ఆరోగ్యశ్రీలో విలీనం కావడంతో రూ.5 లక్షల వరకు వైద్య సేవలు అందే అదృష్టం దక్కింది. ప్రధానమంత్రి జన ఆరోగ్య యో జన కింద రాష్ట్రంలో ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య కార్డులు జారీ అవుతున్నాయి. దేశంలో ఎక్కడైనా సేవలు: ఆయుష్మాన్ భారత్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరూ దేశంలోని ఏ ప్రాంతంలోనైనా ఉచిత వైద్య సేవలు అందుతాయి. కుటుంబంలోని ప్రతి ఒక్కరికి వేరువేరుగా కార్డులు అందజేస్తారు. ముఖ్యంగా మోకాలు చిప్ప మార్పిడి, కిడ్నీ, గుండె, కాలేయ వ్యాధులు ఇతర జబ్బులతో పాటు మొత్తం 1886 రకాల జబ్బులకు శాస్త్ర చికిత్సలు చేసుకోవచ్చు. తెల్ల రేషన్ కార్డు ఉన్న కుటుంబంలో శిశువు నుంచి వృద్ధుల వరకు ప్రతి ఒక్కరూ ఆయుష్మాన్ భారత్ కార్డు పొందేందుకు అర్హులు. సిఎస్‌ఎస్ లేదా ఆరోగ్యశ్రీ అనుబంధ ఆసుపత్రుల్లో పని చేసే ఆరోగ్య మిత్రలను సంప్రదించాలి. సమగ్ర వివరాలు నమోదు చేసుకుని ఈ కేవైసీ ప్రక్రియ పూర్తి చేస్తారు. అందుకు ఆధార్ కార్డు వివరాలు సమర్పించాలి.

నమోదయ్యాక ఇంటికి పోస్టు ద్వారా ఆరోగ్య కార్డు వస్తుంది. కొందరు సి ఎస్ సి సెంటర్ వద్ద డౌన్లోడ్ తీసుకొని కార్డు పొందుతున్నారు. వరంగల్ జిల్లాలో మొత్తం ఆహార భద్రత కార్డులు 6,61,171 ఉన్నాయి. మూడు నెలల నుంచి ఈ కేవైసీ ప్రక్రియ కొనసాగుతోంది. ఇప్పటివరకు 1,63,750 మంది లబ్ధిదారులు మాత్రమే ఆయుష్మాన్ భారత్ కు అనుసంధానం చేసుకున్నారు.

పథకం పేదలకు వరం: డాక్టర్ కమల్ చంద్ నాయక్, ఆరోగ్యశ్రీ వరంగల్ జిల్లా సమన్వయకర్త.

ఆయుష్మాన్ భారత్ పథకం పేదలకు వరం. తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి కుటుంబం ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి ఇందుకోసం సిఎస్సి కేంద్రాలకు వెళ్లి పూర్తి ఉచితంగా నమోదు చేసుకోవచ్చు.

పారిస్ సంఘం రాష్ట్ర అధ్యక్షునిపై దాడిని ఖండిస్తున్నాం

తెలంగాణ రైతు సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్



నవతెలంగాణ- హన్మకొండ

ఆరె సంఘం రాష్ట్ర అధ్యక్షులు చెట్టుపల్లి శివాజీ పై జరిగిన దాడిని ఖండిస్తున్నామని తెలంగాణ రైతు సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ అన్నారు. గురువారం వరంగల్ ప్రెస్ క్లబ్ లో తెలంగాణ రైతు సంఘం ప్రతినిధులతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. శివాజీ ఇంటిపై గుర్తు తెలియని వ్యక్తులు దాడి చేయడం తెలంగాణ రైతు సంఘం తరఫున తీవ్రంగా ఖండిస్తున్నామని దాడి చేసిన వ్యక్తులు ఎవరైనా ఎంతటి వారైనా చట్టపరమైన చర్యలు తీసుకుని కఠినంగా దూసరం శిక్షించాలని డిమాండ్ చేశారు. చెట్టు పెల్లి శివాజీ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. మాపై బుధవారం హైదరాబాద్ ప్రెస్ క్లబ్ ల ప్రెస్ మీట్ పెట్టి మార్తాల చందర్రావు తమపేర్లు చెప్పారని అన్నారు. పాత కక్షలు పెట్టుకొని తమపై బురద అన్యాయమని అన్నారు. చందర్రావు వరంగల్ జిల్లాలో తెలంగాణ రైతు భవనాన్ని తన అల్లుడు పేరుని రిజిస్ట్రేషన్ చేసుకున్నాడని దాన్ని వ్యతిరేకించినందుకు కక్షగట్టినట్టు తెలిపారు. తెలంగాణ రైతు సంఘం తరఫున తెలంగాణ రైతుల హక్కుల కోసం మాత్రమే తాము పోరాడుతున్నామని అన్నారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా కార్యక్రమాలను నిర్మించుకొని సంఘాన్ని బలోపేతం చేస్తున్నామని అన్నారు. ఇవి ఓర్వలేకనే తమపై నిరాదరణమైన ఆరోపణలు చేస్తున్నరని అన్నారు. ఈ సమావేశంలో నాయకులు జెండా, అంబయ్య, రవీందర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

దక్షిణ అయోధ్యగా వల్మీడీని తీర్చిదిద్దుతా

భద్రాచలం తరహాలో అభివృద్ధి - పర్యాటక కేంద్రంగా వల్మీడీ - ప్రతి ఒక్కరూ భక్తి భావాలను పెంపొందించుకోవాలి - జనసంద్రంగా వల్మీడీ - మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

నవతెలంగాణ-పాలకుర్తి

సీఎం కేసీఆర్ సహకారంతో వల్మీడీని దక్షిణ అయోధ్యగా తీర్చిదిద్దుతానని మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. శ్రీ రామ నవమిని పురస్కరించుకొని గురువారం మండలంలోని వలిమిడిలో జరిగిన సీతారాముల కల్యాణానికి మంత్రి ఎర్ర బెల్లి దయాకర్ రావు దంపతులతో పాటు, జిల్లా కలెక్టర్ సిహెచ్ శివలింగయ్య దంపతులు డప్పు వాయిద్యాలతో, కళాకారుల ఆటపాటలతో, బ్రాహ్మణోత్తముల వేద మంత్రాలతో సీతా రామచంద్రస్వామి ఆలయంలో సీతారాముల కల్యాణానికి పట్టు వస్త్రాలను సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సిహెచ్ శివలింగయ్య, అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్‌తో కలిసి మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ వల్మీడీని భద్రాచలం తరహాలో అభివృద్ధి చేసి భక్తులకు సకల సౌకర్యాలు కల్పిస్తానన్నారు.టూరిజం ప్యాకేజీలో పర్యాటక కేంద్రంగా వలిమిడిని 11 కోట్ల 40 లక్షలతో అభివృద్ధి చేస్తున్నామని, మరో 20 కోట్లు మంజూరు చేయడానికి సీఎంకేసీఆర్ సుముఖంగా ఉన్నారని తెలిపారు. దక్షిణ అయోధ్య, భద్రాచలం తరహాలో వల్మిడిని అభివృద్ధి చేసినప్పుడే ఈ ప్రాంతానికి ప్రత్యేక గుర్తింపు ఉంటుందన్నారు. పాలకుర్తి మండలానికి ప్రత్యేక గుర్తింపు ఉన్నదని ముగ్గురు మహా కవులు ఈ ప్రాంతంలో నడయాడారన్నారు. సీఎం కేసీఆర్ సహకారంతో ఈ ప్రాంతాన్ని టూరిజం ప్యాకేజీలో పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేసేందుకు 50 కోట్ల నిధులను మంజూరు చేయించానన్నారు. మహా కవులలో బొమ్మెరకు చెందిన పోతన, పాలకుర్తికి చెందిన తొలి తెలుగు విప్లవ కవి సోమనాథుడు, వల్మీడికి చెందిన వాల్మీకి మహర్షిలు ఈ ప్రాంతంలో పుట్టడం, మహాకవులు పుట్టిన ప్రాంతంలో నాకు ప్రజలు అవకాశం ఇవ్వడం గర్వంగా ఉందన్నారు. పాలకుర్తి నియోజకవర్గంలో గల పురాతన ఆలయాల అభివృద్ధి కోసమే ప్రత్యేక దృష్టిపెట్టానని, భద్రాచలం ఆలయం కన్నా వలిమిడి ఆలయానికి అధికంగా భూములు ఉన్నాయన్నారు.మహాకవుల స్ఫూర్తితో ఈప్రాంత అభివృద్ధికి కృషి చేస్తున్నానని తెలిపారు. వచ్చే శ్రీరామనవమి నాటికి వలిమిడి రూపురేఖలు మారుస్తానని హామీ ఇచ్చారు.సీతారాముల కళ్యాణంలో మంత్రి ఎర్రబెల్లి దంపతులు చేసిన నృత్యాలు చూపర్లను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నల్ల నాగిరెడ్డి, జెడ్పి ఫ్లోర్ లీడర్ పుష్కురి శ్రీనివాసరావు, డిఆర్డిఏ పిడి రాంరెడ్డి, ఆర్డీవో కృష్ణవేణి, కో ఆప్షన్ సభ్యులు ఎండి మదర్, ఐలమ్మ మార్కెట్ కమిటీ చైర్మన్ ముస్కు రాంబాబు, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్, సర్పంచ్ కత్తి సైదులు,



ఉప సర్పంచ్ నీరటి సోమయ్య, ఎంపిటిసి సోమనారాయణ, పాలకుర్తి, వలిమిడి ఆలయాల చైర్మన్లు వెనకదాసుల రామచంద్రయ్య శర్మ, వీరమల్ల జైహింద్, పాలకుర్తి తొర్రూర్ సొసైటీల చైర్మన్లు బొబ్బల అశోక్ రెడ్డి, గోనే మైసిరెడ్డి గ్రామస్తులు వీరమల్ల దేవేందర్, చెరుకు ప్రభాకర్, పర్వతి వెంకటయ్య, బాబురావు, రాజు, బాబయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సహాయం



నవతెలంగాణ-లింగాలఘనపురం

మండల కేంద్రంలో ఇటీవలే మృతి చెందిన బోయిని జయమ్మ కుటుంబాన్ని పరామర్శించి వారి కుటుంబానికి అండగా ఉంటామని ఎడ్ల రాజు తెలిపారు. 15కిలోల నూనె డబ్బా (పీపా) గౌడ యువ జన సంఘం సభ్యులు 50కేజీల బియ్యం గురువారం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎడ్ల రాజు, బోయిని యాదగిరి స్వామి, ఎడ్ల యాకూబ్, బెజ్జం అశోక్, మెడబోయిన చంద్రశేఖర్, ఎడ్ల వసంత్, జుట్టు యాకేష్, బెజ్జం మహేష్, పులకరం యాకయ్య, ఆకుల నాగరాజు, బోయిన శీను, గంగాదేవి క్రాంతికుమార్, యాకు (దిల్), పులకరం రమేష్, బోయిని లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

గీత కార్మికుడు మృతి

నవతెలంగాణ-చిన్నగూడూరు



తాటి చెట్టు పై నుండి జారి గీత కార్మికుడు మృతి చెందిన సంఘటన గురువారం మండలంలోని విస్సంపల్లి గ్రామంలో చోటు చేసుకుంది. స్థానికులు, బంధువులు తెలిపిన వివరాల ప్రకారం బొమ్మకంటి ఎల్లయ్య (70) రోజు మాదిరిగా తాడి చెట్టు ఎక్కుతుండగా ప్రమాదవశాత్తు జారి కింద పడడంతో పక్కనున్న స్థానికులు గుర్తించి వెంటనే మహబూబాబాద్ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతిచెందాడు. విషయం తెలుసుకున్న కేజీకేఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గౌని వెంకన్న, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గునిగంటి మోహన్ మృత దేహానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతి చెందిన కుటుంబానికి ప్రభుత్వం రూ.10 లక్షలు ఎక్స్గ్రేషియా ఇచ్చి ఆదుకోవాలని కోరారు. మృతుడికి భార్య, ఇద్దరు కుమారులు, కూతురు ఉన్నారు.

ఛలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి : శోభన్ బాబు

నవతెలంగాణ-దేవరుప్పుల

ఎస్సీ రిజర్వేషన్ ఫలాలు ఎస్సీలలోని 59 కులాలకు సమానంగా పంపిణీ చేయాలని మాదిగ ఉప కులాలకు సామాజిక న్యాయం జరగాలంటే ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ బిల్లును పార్లమెంట్లో ప్రవేశపెట్టి చట్టం చేయాలని మాదిగ రాజకీయ పోరాట సమితి (ఎమ్మార్పీఎస్) జనగామ జిల్లా అధ్యక్షులు గోళ శోభన్ బాబు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు బి.ఎన్ రమేష్ కుమార్ మాదిగ ఆదేశాల మేరకు గురువారం మండల కేంద్రంలో పత్రిక విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి అధికారంలో వస్తే 100 రోజుల్లో ఎస్సీ వర్గీకరణ చేస్తామని చెప్పి తొమ్మిది సంవత్సరాలు దాటిన పార్లమెంట్లో ఎస్సీ వర్గీకరణకు ఆమోదించడం లేదన్నారు. ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ సాధనకై నిరసన ధర్నా ఏప్రిల్ 4,5 తేదీలలో న్యూ ఢిల్లీ జంతర్ మంతర్‌లో నిర్వహించే ఛలో ఢిల్లీ కార్యక్రమాన్ని మాదిగ విద్యార్థులు, యువకులు, ఉద్యోగస్తులు, మేధావులు, మహిళలు, కవులు, కళాకారులు, మాదిగ అనుబంధ సంఘాల నాయకులు పాల్గొని ధర్నా విజయవంతం చేయవలసిందిగా పిలుపు నిచ్చారు.

జిల్లాలో ఇవే 10 పరీక్షా కేంద్రాలు

నవతెలంగాణ - జనగామ కలెక్టరేట్

ఏప్రిల్ 3 నుండి ప్రారంభమయ్యే 10వ తరగతి పరీక్షల కోసం జిల్లా వ్యాప్తంగా 42 పరీక్షా కేంద్రాలను అధికారులు ఏర్పాటు చేశారు. జిల్లాలో మొత్తం విద్యార్థినీ విదార్థులు 6748 మంది ఈ పరీక్షలను రాయనున్నారు. పరీక్షా కేంద్రాల్లో అందు కోసం సకల ఏర్పాట్లను చేసేందుక జిల్లా యంత్రాంగమంతా తలమునకలై ఉంది. జనగామ పట్టణంలో 8 పరీక్షా కేంద్రాలతో పాటు మండలంలోని పెంబర్తి జిల్లా పరిషత్ ఉన్న పాఠశాలలో మరో పరీక్షా కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. స్టేషన్‌ఘన్‌పూర్‌లో 5 పరీక్షా కేంద్రాలతో పాటు ఆ మండలంలోని ఛాగల్లు, ఇప్పగూడ జిల్లా పరిషత్ ఉన్న పాఠశాలల్లో పరీక్షలు రాసేందుకు అధికారులు ముమ్మర చర్యలు తీసుకుంటున్నారు. బచ్చన్నపేటలో 3, దేవరుప్పులలో 3, కొడకండ్లలో 2, జాఫర్‌ఘడ్ 3, లింగాలఘణపురం 2, చిల్పూరు 2, నర్మెట 3, పాలకుర్తి 4, రఘునాథపల్లి 3, తరిగొప్పులలో 1 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. జనగామ పట్టణంలో జెడ్పీఎస్ఎస్ (బాలురు) 135 విద్యార్థులకు, ప్రభుత్వ ఉన్నత పాఠశాల (179), సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాలలో ఎ (200), బి (199). సెయింట్ మేరీ ఉన్నత పాఠశాలలో 200 మంది విద్యార్థులకు, సెయింట్ పాల్ ఉన్నత పాఠశాలలో 200 మంది విద్యార్థులకు, హైదరాబాద్ రోడ్డులోని ఏకశిల ఉన్నత పాశాలలో (200), సాన్ మారియా పాఠశాలలో (188), పెంబర్తి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 180 మంది విద్యార్థులు పరీక్ష రాసేలా ఏర్పాట్లు చేశారు.బచ్చన్నపేటలోని మాడల్ స్కూల్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలతో పాటు అదే మండలం కొన్నె ఉన్నత పాఠశాలలో, దేవరుప్పుల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలతో పాటు చిన్నమడూరు, కామారెడ్డిగూడెం ఉన్నత పాఠశాలలో, పాలకుర్తిలోని టిఎస్ డబ్ల్యుఆర్ఎస్‌లో ఎ (180), బి (175) పరీక్షా కేంద్రాలు, ఉన్నత పాఠశాలలో ఎ(170), బి(155) పరీక్షా కేంద్రాలను, రఘునాథపల్లిలో అక్కడి ఉన్నత పాఠశాలతో పాటు నిడిగొండ ఉన్నత పాఠశాలలో, వెల్దిలోని టిఎస్ఎంఎస్‌లో పరీక్షా కేంద్రం, లింగాలఘణపురంలో మండల కేంద్రంలోని టిఎస్ఎంఎస్ (211)తో పాటు నెలుట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో, తరిగొప్పుల ఉన్నత పాఠశాలలో పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. విద్యార్థులు సకాలంలో హాజరై ఎలాంటి మానసిక ఒత్తిడికి గురి కాకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలని సూచించడమే కాకుండా అందుకు తగిన ఏర్పాటు చేస్తున్నారు.

ఆర్థిక సహాయం



నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

మండలంలోని తానేదార్‌పల్లి గ్రామంలో వార్డు సభ్యులు మాచర్ల రాజు, అతని కుమారుడు శ్రీరామ్ అనారోగ్యంతో మరణించడం పట్ల జిల్లా ప్రభుత్వాసుపత్రి సూపరిండెంట్ డా. సుగుణాకర్ రాజు విచారం వ్యక్తం చేశారు. గురువారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి, ఆర్థిక సాయం అందించారు. మృతుడు రాజు కూతురు సౌజన్యకు పై చదువుల కోసం సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మాచర్ల గణేష్, ఏఎంసీ వైస్ చైర్మన్ చల్లా చందర్, రఘు రాములు, రఘురెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

యువకుడి ఆత్మహత్య



నవతెలంగాణ-లింగాలఘనపురం

మండలంలోని నెల్లుట్ల గ్రామానికి చెందిన కడకంచి రాజు నెల్లుట్లలోని ఎర్రకుంటలో పడి ఆత్మహత్యకు పాల్పడినట్లు ఎస్ఐ ప్రవీణ్ తెలిపారు. గురువారం కడకంచి రాజు తండ్రి కడకంచి గట్టయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని తన కుమారుడు సంవత్సరం క్రితం సరిత అనే అమ్మాయితో వివాహం చేసుకున్నాడు. ఆమె ఐదు నెలల గర్భవతి. తన కొడుకుకి మతిస్థిమితం సరిగా లేదు. మతిస్థిమితం సరిగా లేనందున నెల్లుట్లలోని ఎర్రగుంటలో నిన్న సాయంత్రం ఆత్మహత్య చేసుకోగా ఉదయం అతని శవం లభ్యమైంది. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

పంటల వివరాలపై కలెక్టర్ సమీక్ష

నవతెలంగాణ - జనగామ కలెక్టరేట్

ఇటీవల కురిసిన అకాల వర్షాలకు నష్టపోయిన పంటల వివరాలపై జిల్లా కలెక్టర్ సిహెచ్ శివలింగయ్య సమీక్షించారు. బుధవారం రాత్రి అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్‌తో కలిసి వ్యవసాయ శాఖ అధికారులతో పాటు సంబంధిత సిబ్బందితో క్యాంపు కార్యాలయం నుండి నిర్వహించిన టెలికాన్ఫరెన్స్‌లో వివరాలను అడిగి తెలుసుకున్నారు. వడగళ్ళ వర్షాలకు నష్టపోయిన రైతుల వివరాలను నమూనా ప్రొఫార్మాలో సిద్ధం చేయాలని, వివరాలను ప్రభుత్వానికి పంపించాల్సి ఉంటుందని అధికారులను ఆదేశించారు.

ఘనంగా సీతారాముల కళ్యాణ వేడుకలు

నవతెలంగాణ-నెల్లికుదురు

అంగరంగ వైభవంగా శ్రీ సీతారాముల కళ్యాణం మహోత్సవ వేడుకలను మండలం కేంద్రంతో పాటు వివిధ గ్రామాలలో ఘనంగా నిర్వహించుకున్నారు. నెల్లికుదురు బ్రాహ్మణ కొత్తపల్లి శ్రీరామగిరి వావిలాల ఆలేరు మదనతోర్తి గ్రామాలతో పాటు వివిధ గ్రామాల్లో శ్రీరామ నవమి పురస్కరించుకొని శ్రీ సీతారామ చంద్ర కళ్యాణాన్ని వేద పండితులచే ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఎర్రబెల్లి మాధవి నవీన్ రావు, వైస్ ఎంపీపీ జిల్లా వెంకటేష్, జడ్పీటీసీ లేకపోతుల శ్రీనివాస్ రెడ్డి, మండల అధ్యక్షుడు పరిపాటి వెంకటరెడ్డి,సర్పంచ్ చింతకుంట్ల యాకన్న, బీరవెల్లి యాదగిరిరెడ్డి, బొల్లెపల్లి శ్రీనివాస్, చిరా లక్ష్మీ జనార్ధన్ రెడ్డి, ఉపసర్పంచ్ యాకాంతం గౌడ్ పాల్గొన్నారు.

తొర్రూరు :పట్టణంలోని బంజారానగర్ (దుబ్బ తండా)లోని అభయాంజనేయ స్వామి ఆలయంలో శ్రీరామ నవమి వేడుకలను గురువారం వైభవోపేతంగా నిర్వహించారు. కళ్యాణ మహోత్సవానికి ముఖ్య అతిథిగా మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు హాజరయ్యారు. మధ్యాహ్నం 12గంటల ప్రాంతంలో భాజాభజంత్రీలు, వేదమంత్రాలు, ముత్యాల తలంబ్రాలతో సీతారాముల కల్యాణాన్ని ఎంతో కమనీయంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ వాగ్యానాయక్, ప్రధాన కార్యదర్శి ధరావత్ జై సింగ్, ధరావత్ రాజేష్ నాయక్, డాక్టర్ బాలాజీ, శ్రీనాథ్ బాబురావు, శంకర్, తారా సింగ్, డీవో శంకర్, ధరావత్ సోమన్న, నెహ్రూ, బాలు నాయక్, కిషన్ నాయక్ పాల్గొన్నారు.

జనగామకలెక్టరేట్ : సీతారాముల కళ్యాణం గురువారం కన్నుల పండువగా జరిగింది. స్థానిక బాలాజీనగర్‌లోని ఎల్లమ్మ దేవాలయం వద్ద ఆలయ వ్యవస్థాపకులు మెరుగు సుధాకర్-సుజాత కుటుంబ సభ్యులు ఘనంగా రాములోరి కళ్యాణం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి ప్రసాద్ శర్మ, లగిశెట్టి కృష్ణమూర్తి-పద్మావతి, సరోజన, భవాని, డాక్టర్ సుగుణాకర్ రాజు, కాలనీ భక్తులు పాల్గొన్నారు. అనంతరం తీర్థప్రసాదాలు స్వీకరించి కన్న కానులను సమర్పించారు.

భక్త మార్కెండేయ ఆలయంలో..

కళ్ళెం రోడ్డులోని శ్రీ భక్త మార్కెండేయ దేవాలయంలో కమిటీ ఆధ్వర్యంలో సీతారాముల కళ్యాణం భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. అనంతరం అన్నదాన కార్యయక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షులు దోర్నాల వెంకటేశ్వర్లు, ఎక్కలదేవి సింహాద్రి, ఏల జనార్ధన్, కాముని శ్రీనివాస్ బాబు, దోర్నాల కుమార్, పిట్టల సతీస్, మాదాసు ఎల్లయ్య, నల్ల అంజనేయులు, బిట్ల విజయ్ కుమార్, పోపా గౌరవాధ్యక్షులు గుమ్మడవెల్లి సత్యనారాయణ, మాజీ అధ్యక్షులు మచ్చ బాల నర్సయ్య, మంగలంపల్లి జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

గూడూరు : శ్రీరాముల వారి కళ్యాణ మహోత్సవం గూడూరు మండల కేంద్రంలో కనుల పండుగగా నిర్వహించారు. అశేష ఘట్టాన్ని తిలకించేందుకు భారీ సంఖ్యలో జనం హాజరయ్యారు శ్రీలక్ష్మి నారాయణస్వామి సేవా సమితి గూడూర్ వారి ఆధ్వర్యంలో భక్తులకు ఏర్పాటు చేశారు. ఆలయ కమిటీ చైర్మన్ ఏపూరి శ్యామ్ సుందర్ రెడ్డి, ఆలయ కమిటీ అధ్యక్షులు నునావత్ రమేష్ ఆధ్వర్యంలో కళ్యాణ మహోత్సవం జరిగింది. కార్యక్రమంలో గ్రామ పెద్దలు డాక్టర్ ఏపూరి రవీందర్ రెడ్డి, తహసీల్దార్ ఎమ్.అశోక్ కుమార్, సమ్మెట సుధాకర్, బిక్షపతి పాల్గొన్నారు. అలాగే వివిధ గ్రామాల్లో సీతారాముల వారి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు

ప్రతిభావంతులను గుర్తించడం అభినందనీయం : రేగూరి వెంకన్న


నవతెలంగాణ-తొర్రూర్‌రూరల్

ప్రతిభ కలిగిన విద్యార్థులను గుర్తించి ప్రోత్సహిస్తున్న లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రుర్ టీచర్స్ సేవలు అభినందనీయం అని లయన్స్ క్లబ్ రీజియన్ చైర్మన్ రేగూరి వెంకన్న అన్నారు. లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఫేస్ పోస్టర్ కాంటెస్ట్ పెయింటింగ్ ఆర్ట్ పోటీలో టీచర్స్ క్లబ్ నుండి హరిపిరాల గ్రామానికి చెందిన కుమ్మరి రాజు జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాల హరిపిరాలలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థి పోటీలో పాల్గొని రీజియన్ స్థాయిలో ప్రథమ, జిల్లా స్థాయిలో ప్రథమ, మల్టిపుల్ కౌన్సిల్‌లో కూడా ప్రథమ స్థానంలో నిలిచి అంతర్జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక అయిన సందర్భంగా రీజియన్ చైర్మన్ వెంకన్న టీచర్స్ క్లబ్ అధ్యక్షులు రాయిపెల్లి యాకయ్యతో కలిసి రాజుకు తల్లి, తండ్రి చిన్నప్పుడే చనిపోవడంతో రాజును చదివిస్తున్న ఆ విద్యార్థి మేనమామ తోట అశోక్ అత్తమ్మ ఇందిరలను, రాజును అభినందించి శాలువాతో సన్మానం చేసి ఆర్థిక సహాయం అందచేశారు. రాజుకు రాబోయే రోజుల్లో లయన్స్ క్లబ్ నుండి సహాయం అందిస్తామన్నారు. అశోక్ దంపతులు, రాజులు వెంకన్న, యాకయ్యకి, సహకరించిన గైడ్ టీచర్ నిమ్మల రవికి కృతజ్ఞతలు తెలిపారు.

అంతర్గత రోడ్ల నిర్మాణానికి కృషి : జెడ్పీ ఫ్లోర్ లీడర్ మంగళపెల్లి

నవతెలంగాణ-తొర్రూర్‌రూరల్

మండలంలోని పెద్ద దుబ్బ తండ గ్రామపంచాయతీ పరిధిలో అంతర్గత రోడ్ల నిర్మాణానికి, అభివృద్ధి కొరకు కృషి చేస్తానని జడ్పీ ఫ్లోర్ లీడర్ మంగళపెల్లి శ్రీనివాస్ అన్నారు గురువారం మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సహకారంతో గ్రామపంచాయతీ పరిధిలోని భీముని తండా, సోమ్లా తండా, మంగళ్ సాయితండా పరిధిలో 50 లక్షల రూపాయలతో నిర్మిస్తున్న సిసి రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జాటోత్ విజయ్ కుమార్, షేక్ అంకుష్, మండల నాయకులు పులి వెంకన్న, జాటోత్ సురేష్, వార్డ్ మెంబర్ జాటోత్ శీను, గ్రామ నాయకులు భూక్య వెంకన్న, దేవేందర్, సైదులు, శోభన్, బాలు, బుజ్జి, సునీత, రోజా తండముఖ్యులు పాల్గొన్నారు.





బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-సంగెం

మండలంలోని చింతలపల్లి గ్రామంలో ఇటీవల కొలువుల నీల మతి చెందారు.మతురాలి కుటుంబానికి స్పందించిన ఆత్మకూరు మార్కెట్ వైస్ చైర్మన్, సూర్య ట్రస్ట్ చైర్మన్ గజ్జి విష్ణు, సూర్య హాస్పిటల్ యండి డా సురేష్ గురువారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ.5000 ఆర్థిక సాయం అందించారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన యువకులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా శ్రీరామనవమి వేడుకలు

నవతెలంగాణ- తాడ్వాయి

తాడ్వాయి మండల కేంద్రం, కాటాపూర్, నార్లాపూర్ గ్రామాల్లో గురువారం శ్రీరామ నవమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కాటాపూర్‌లో రామాలయ కమిటీ చైర్మన్ దిడ్డి మోహన్ రావు, కమిటీ సభ్యులు కళ్యాణం జరిపించారు. కాటాపూర్ రామాలయంలో మేడిశెట్టి లావణ్య పురుషోత్తం ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సర్పంచ్ గౌరమ్మ, మాజీ సర్పంచ్ పులి నర్సయ్య, గౌడ సంఘం నాయకులు పులి చిన్న నర్సయ్య గౌడ్, గండి రాజు, రామాలయ కమిటీ కార్యదర్శి గండు నరేష్, కోశాధికారి గడ్డం రాజ్ కుమార్, ఉపాధ్యక్షులు కుసుమ వెంకటేశ్వర్లు, మద్దూరి రాములు, పల్నాడు సత్యం, మేడిశెట్టి మల్లయ్య, చిన్న చారి, ముత్తినేని లక్ష్మయ్య ఇందారం లాలయ్య, తదితరులు పాల్గొన్నారు.

గోవిందరావుపేట : మండల వ్యాప్తంగా పస్రా, గోవిందరావుపేట, చల్వాయి, బుసాపురం, మచ్చాపురం సోమలగడ్డ, దుంపెల్లిగూడెం, రాంనగర్, ఎల్బీనగర్, కర్లపల్లి లక్ష్మీపురం, ముద్దులగూడెం గాంధీ నగర్ రాఘవపట్నం, రంగాపురం, ముత్తాపురం ప్రాజెక్టు నగర్ గ్రామాల్లో ఆయా ఆలయ కమిటీల ఆధ్వర్యంలో రాముల వారి కళ్యాణాన్ని అట్టహాసంగా నిర్వహించారు. పస్రాలో స్వామివారికి ముత్యాల తలంబ్రాలు, పట్టు వస్త్రాలు కొత్తూరు సమ్మిరెడ్డి సమర్పించారు.

శ్రీరామనవమి కళ్యాణంలో పాల్గొన్న చల్లా

మహాముత్తారం : మహాముత్తారం మండల ప్రజాప్రతిని ధులు, గ్రామ ప్రజల ఆహ్వానం మేరకు మండలంలో జరిగిన సీతారాముల కళ్యాణ మహో త్సవానికి బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, కాటారం పిఎసిఎస్ చైర్మన్ చల్లా నారాయణ రెడ్డి హాజరై పూజలు చేశారు. అనంతరం గ్రామస్తులు, పురోహితుల ఆధ్వర్యంలో ఆయ నను ఘనంగా సన్మానించారు. రాములవారి కళ్యాణానికి రూ.5,000 చల్లా అందజేశారు. స్థానిక ప్రజాప్రతినిధులు, ఆలయ కమిటీ సభ్యులు, జగన్ నాయక్, రాజు నాయక్, గ్రామస్తులు పాల్గొన్నారు.

మహదేవపూర్ : శ్రీ రామనవమి సందర్భంగా మహదేవ్‌పూర్ మండలం బొమ్మాపూర్ గ్రామం లో శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో జ సీతారాముల కళ్యాణ మహోత్సవం గురువారం ఘనంగా జరిగింది. బీజేపీ రాష్ట్ర నాయకులు చంద్రుపట్ల సునీల్ పాల్గొని ప్రజలు సుభిక్షంగా ఉండాలని అన్నారు. వారి వెంట మండల అధ్యక్షులు సిరిపురం శ్రీమన్నారాయణ, మండల ప్రధాన కార్యదర్శులు సూరం మహేష్, మంథని రాజేందర్, బీజేవైఎం మండల అధ్యక్షులు రాంశెట్టి మనోజ్ సోషల్ మీడియా జాయింట్ కన్వీనర్ రాజు తదితరులు ఉన్నారు.









బీసీ రైతు విభాగం జిల్లా ఉపాధ్యక్షునిగా వీర్ల దిలీప్

నవతెలంగాణ-నడికూడ

తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల నరేందర్ గౌడ్ ఆదేశాల మేరకు హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షులుగా నడికుడ మండలం రాయపర్తి గ్రామానికి చెందిన వీర్ల దిలీప్ ను నియమించారు. తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రైతు విభాగం రాష్ట్ర అధ్యక్షులు వరికెల కిషన్ రావు నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వీర్ల దిలీప్ మాట్లాడుతూ నా నియామకానికి సహకరించిన రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల నరేందర్ గౌడ్, దేవగొండ నరేష్ చారి, బండారి దేవేందర్, నాయిని భరత్, బీసీ నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అజయ్, నవీన్, అరుణ్, శశి కుమార్, వినయ్, అశోక్ బీసీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలి

నవతెలంగాణ-చెన్నారావుపేట

బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మంత్రి కేటీఆర్, ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డిల ఆదేశాల మేరకు మండల పరిధిలోని అమీనాబాద్ గ్రామంలో ఈనెల 31న శుక్రవారం నాడు నిర్వహించే ఆత్మీయ సమ్మేళనమును విజయవంతం చేయాలని సొసైటీ చైర్మన్, ఖాదర్ పేట గ్రామ క్లస్టర్ ఇంచార్జి ముద్దసాని సత్యనారాయణరెడ్డి పిలుపునిచ్చారు.గురువారం మండలంలోని ఖాదర్ పేట గ్రామంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ, అమీనాబాద్ గ్రామంలోని రైతు వేదిక సమీపంలో నేడు శుక్రవారం ఉదయం 10గంటలకు జరగబోయే ఆత్మీయ సమ్మేళనానికి ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరవుతున్నారని అమీనాబాద్ క్లస్టర్ పరిధిలోని ఖాదర్ పేట, అమీనాబాద్, పత్తినాయక్ తండా, లింగగిరి, తోపనగడ్డ తండ, బాపునగర్, కందిగడ్డ తండ, శంకరంతండా, గొల్లపల్లి, గొల్లభామ తండ, సూర్యాపేట తండ గ్రామాల పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల నాయకులు బాల్నె వెంకన్న, గ్రామ సర్పంచ్ అనుముల కుమారస్వామి, నాయకులు పెంతల బుచ్చిరెడ్డి, అరిగెల మల్లయ్య గూడ మల్లయ్య, సెంచు నాగరాజు, సింగిరెడ్డి రవి, కూస రాజు, అరిగెల కుమారస్వామి, దొడ్డ సాంబయ్య, నల్ల అశోక్, గూడ మంజుల, సర్వ రమ, అనుముల యశోద, మేడిద రమ, తదితరులు పాల్గొన్నారు.

గ్లోబల్ హాస్పిటల్స్‌లో సరికొత్త విధానం : ఆర్థో డాక్టర్ సిద్ధార్థ

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

హనుమకొండ జిల్లా నయీమ్ నగర్ లోని ప్రెసిడెంట్ కాన్ఫరెన్స్ హాల్లో తెలంగాణ అసోసియేషన్ ఆఫ్ ఫిజియో థెరపీ ఆధ్వర్యంలో గ్లోబల్ హాస్పిటల్స్ హైదరాబాద్ నుండి డాక్టర్ సిద్ధార్థ మారేడుపాక జాయింట్ రీప్లేస్మెంట్ సర్జన్ ముఖ్యఅతిథిగా హాజరై కీలు మార్పిడిలో వచ్చిన అదు నాతన కండ కోయకుండా సబ్వేస్ట్ విధానములో ఎలాంటి నొప్పి లేకుండా కీలు మార్పిడి చేసే విధానాన్ని వివరిం చడం జరిగింది. మోకాలు ఆపరేషన్ జరిగిన వెంటనే పేషంటు నడువగలరని మరియు అతి త్వరగా నార్మల్ స్థితికి వచ్చి తన పని తను చేసుకోగలరని పూర్వస్థితిని చేరుకొని సాధారణ నడక, ఇతర పనులు చేసుకోగలరని డాక్టర్ సిద్ధార్థ వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో



తెలంగాణ అసోసియేషన్ ఆఫ్ ఫిజియోథెరపిస్ట్ రాష్ట్ర నాయకులు డాక్టర్ శివరామకృష్ణ డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ డాక్టర్ రాము డాక్టర్ శ్రవణ్ డాక్టర్ క్రాంతి డాక్టర్ ప్రకాష్ డాక్టర్ సురేష్ డాక్టర్ సంపత్ రెడ్డి వాగ్దేవి కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ రామకృష్ణ కాకతీయ కాలేజ్ ప్రొఫెసర్ , ఫిజియోథెరపిస్టులు, అసోసియేషన్ ప్రతినిధులతో పాటు గ్లోబల్ హాస్పిటల్ ప్రతినిధులు డిప్యూటీ మేనేజర్ శ్రీధర్ వరంగల్ ఇంచార్జ్ రమేష్ పాల్గొన్నారు.

గజవెల్లి శేషాద్రి కి జాతీయ స్థాయి ఉగాది లెజెండ్ అవార్డు

నవతెలంగాణ-పర్వతగిరి

మండలం లోని గోపనపల్లి గ్రామానికి చెందిన చిందు యక్షగానం కళాకారుడు గజవెల్లి శేషాద్రి కి జాతీయ స్థాయి అవార్డు లభించింది.క్రాంతి జ్యోతి మహిళా సాధికారత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యం లో ఆ సంస్థ చైర్ పర్సన్ డాక్టర్ రజనిరుద్రమ చేతుల మీదుగా పరకాల పట్టణం లో ఎంఎస్‌రావు ఫంక్షన్ హాల్‌లో ఈ నెల 27న అందుకున్నాన్నారు.గత ముప్పై సంవత్సరాలుగా వుమ్మడి తెలుగు రాష్ట్రాల్లో అనేక గ్రామాల్లో ప్రదర్శనలు చేసినట్టు



చెప్పారు. ఆకాశవాణి దూర దర్శన్ లతో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలపై తన బృందంతో పలు ప్రదర్శనలు చేసినట్లు ఆయన చెప్పారు.

బీజేపీ ప్రభుత్వాన్ని గద్దెదించే రోజులు దగ్గర పడ్డాయి : కాంగ్రెస్

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు శివ సేనా రెడ్డి ఆదేశాల మేరకు వరంగల్ పశ్చిమ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కొడిపాక గణేష్ ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ కి మద్దత్తు గా కాగడాల ర్యాలీ నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అర్బన్ జిల్లా యువ జన కాంగ్రెస్ అధ్యక్షులు రేపల్లె శ్రీ రంగనాథ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వాన్ని గద్దె దించే రోజులు దగ్గర పడ్డాయని అన్నారు మతవిద్వేశంతో ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తూ అల్లర్లు సృష్టిస్తున్నారు అన్నారు. ఈ కార్యక్రమంలో పదో డివిజన్ అధ్యక్షులు బక్కి అఖిల్, 7వ డివిజన్ బీసీ సెల్ అధ్యక్షులు బన్నీ సాయి రాజ్, జిల్లా ప్రధాన కార్యదర్శి చెవ్వ శివ రామ కృష్ణ, కార్యదర్శి బొక్కల ప్రమోద్, వర్ధన్నపేట యూత్ అధ్యక్షులు బిర్రు రాజు, హసన్ పర్తి మండల అధ్యక్షులు సౌరం చరణ్ తేజ్, 66వ డివిజన్ అధ్యక్షులు తాళ్ల మధు, రంజిత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ

నవతెలంగాణ-రాయపర్తి

మండలంలోని మహబూబ్ నగర్, తదితరగా గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్, కళ్యాణ లక్ష్మి చెక్కులను లబ్ధిదారులకు గురువారం మండల కేంద్రంలో ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి, జడ్పీటీసీ రంగు కుమార్ అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ ప్రతి ఒక్క కుటుంబానికి సంక్షేమ ఫలాలు అందుతున్నాయని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మునవత్ నర్సింహా నాయక్, ఎపిఎసిఎస్ చైర్మన్ రామచంద్రారెడ్డి, రైతుబంధు మండల కోఆర్డినేటర్ ఆకుల సురేందర్ రావు, సర్పంచులు లేతాకుల సుమతి యాదవ రెడ్డి, గాదె హేమలత రవీందర్ రెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, మండల పార్టీ ఉపాధ్యక్షుడు ఎండీ నయీమ్, ఎంపీటీసీ ఐత రాంచందర్, తదితరులు పాల్గొన్నారు.

శివకృష్ణ సేవలు స్ఫూర్తిదాయకం

నవతెలంగాణ-కాశిబుగ్గ

ప్రచార ఆర్భాటాలకు దూరంగా ఉంటూ ఎంతోమంది అభాగ్యులకు సేవలందిస్తున్న శివకృష్ణ సేవలు స్ఫూర్తిదా యకమని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మాదాసి ప్రభాకర్, చింతపట్ల సాయి అన్నారు. గురువారం వరంగల్ తూర్పు నియోజకవర్గానికి చెందిన వన్ గ్రామ్ గోల్డ్ అధినేత శివకృష్ణ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించి ఆయ నను సత్కరించారు. వ్యాపారవేత్తగా రాణిస్తూనే పేదలకు సేవ చేయడం గొప్ప విషయం అన్నారు. కార్యక్రమంలో తూర్పు నియోజకవర్గ నాయకులు కత్తెరశాల శ్రీధర్, మాదాసి శ్రీధర్, తనుగుల సంపత్, వినోద్, రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

భక్తులకు మజ్జిగ పంపిణీ

నవతెలంగాణ-మట్టెవాడ

ఆర్యవైశ్య చైతన్య పోరాట సమితి వరంగల్ జిల్లా అధ్యక్షుడు గుండా ప్రభాకర్ గుప్త ఆధ్వర్యంలో గురువారం మజ్జిగ పంపిణీ చేశారు. శ్రీరామనవమిని పురస్కరించుకొని ఏసిపిఎస్ సభ్యులతో కలిసి మంచినీరు, మజ్జిగ పంపిణీని కార్పొరేటర్ బసవరాజ్ కుమార్, మట్టెవాడ ఎస్ఐ నవీన్ కుమార్ హాజరై ప్రారంభించారు. శ్రవణ్ కుమార్, విశ్వేశ్వరరావు, సంతోష్, వెంకటనారాయణ, మల్లికార్జున్, దార పూర్ణ సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సీతారాముల కళ్యాణం

భక్తులతో కిటకిటలాడిన ఆలయాలు





నవతెలంగాణ-మరిపెడ

మరిపెడమండల వ్యాప్తంగా శ్రీరామనవమిని పురస్కరించుకుని అన్ని రామాల యాల్లో సీతారాముల కల్యాణ క్రతువును గురువారం కన్నుల పండువగా నిర్వహిం చారు.ఈ సందర్భంగా మండలంలోని మరిపెడ మున్సిపల్ కేంద్రం,ఎడ్జెర్ల, ఉల్లేపల్లి, రాంపురం, తానంచర్ల, కుద్యతండా,తండధర్మారం, బాలిని దర్మారం, నీలికుర్తి, ఎల్లంపేట, ఆలయాలను అందంగా విద్యుద్దీపాలు, పూలతో అలంకరించారు. తెల్లవారు జాము నుంచే ఆలయాలు భక్తులతో కిటకిట లాడాయి. వేద మంత్రాలు, మంగళవా యిద్యాలు, మేలతాళాల మధ్య రాములోరి కల్యాణం వైభవంగా నిర్వహించారు. ఈ వేడుక కు భక్తులు అధిక సంఖ్యలో హాజరై కల్యాణాన్ని తిలకించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.రాంపురం వేడు కకు యువనేత రవిచంద్ర, సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడుడ తాళ్లపల్లి శ్రీనివాస్, ఎంపీటీసీ ఫోరం అధ్యక్షుడు తాళ్ల పల్లి రఘు, కేసము ద్రం మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ రాంపెల్లి రవి, ఎంపీటీసీ నరేష్ తదితరులు హాజరై కల్యాణాన్ని తిలకించారు. అదే విధంగా తానం చెర్ల అభ యాంజనేయ స్వామి దేవాలయంలోశ్రీరాములవారి కళ్యాణం దేవస్థాన ధర్మకర్తలు రామసహాయం రంగారెడ్డి గారి రామ సహాయం సత్యనారాయణరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది.

ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ శారదా రవీందర్, మాజి జడ్పీటీసీ మాణిక్యం, పాదూరి రామచెంద్రారెడ్డి, సర్పంచ్ శ్వేతాముకేశ్, రావుల వెంకటరెడ్డి, సత్యనారాయణరెడ్డి, శేఖరెడ్డి, పాశం గోపాల్ రెడ్డి, రామ సహాయం రఘు, కందిబండ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు. తండ ధర్మారంలో జరిగిన కళ్యాణ వేడుకలో ఎంపీపీ గుగులోత్ అరుణ రాంబాబు, మాజీ ఎంపీపీ గుగులోత్ వెంకన్న పాల్గొన్నారు. అనంతరం గ్రామంలో మహన్నదాన కార్యక్రమం చేపట్టారు. మరిపెడ ఆంజనేయ ఆలయంలో మునిసిపల్ చైర్మెన్ గుగులోత్ సింధూర రవి, వైద్యాధికారి రవి పాల్గొన్నారు.





గోపాలస్వామి సంస్మరణ సభ

నవతెలంగాణ-లింగాలఘనపురం

మండలంలోని నెల్లుట్ల వాస్తవ్యులు సంబోజు గోపాలస్వామి ఉపాధ్యాయులు రోడ్డు ప్రమాదంలో మరణించారు. వారి జ్ఞాపకార్థం నెల్లుట్ల ఉపాద్యాయ మిత్ర మండలి ఆద్వర్యంలో పోస్టర్ గురువారం విడుదల చేశారు. జనగామ పట్టణంలోని బాలాజీ నగర్ ఎల్లమ్మగుడి దగ్గర వారి స్వగృహంలో మధ్యాహ్న బోజనం అనంతరం మధ్యాహ్నం 2గంటలకు సంస్మరణ సభ నిర్వహించనున్నట్లు ఉపాధ్యాయ మిత్ర మండలి తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రాథమిక పాఠశాల కిష్టగూడెం ప్రధానోపాధ్యాయులు సంబోజు గోపాలస్వామి రోడ్డు ప్రమాదంలో అకాల మరణం చెందడం విచారకరం. వారు మండలంలోని నాగారం, కిష్టగూడెం పాఠశాలల్లో దాదాపు 23సంవత్సరం ఉపాధ్యాయ వృత్తిని నిర్వ హించి అందరిమన్నలను పొందారు. మండలంలోని విద్యాదికారులు, ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు, ఉద్యోగ,నిరుద్యోగ, పదవీ విరమణ పొందిన వారు ప్రజాసంఘాలు అందరూ సకాలంలో హాజరై వారి ఆత్మకు శాంతి కలిగించాలని కోరుతూ నెల్లుట్ల అంబేద్కర్ విగ్రహం వద్ద వాల్ పోస్టర్లను ఉపాద్యాయ మిత్ర మండలి విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర్లు, శ్రీ హరి, యాదయ్య, సత్యనారాయణ, చంద్రయ్య, వేణుగోపాల్, బాలనర్సయ్య, ఉపేందర్, సత్యం, వజ్రయ్య, ఉమ్మడి వరంగల్ జిల్లా విరసం కన్వీనర్ కోడేం కుమారస్వామి పాల్గొన్నారు.

గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి

అర్థరాత్రి ఉద్రిక్తత - క్రషర్ ప్రాంగణంలో శవంతో కుటుంబ సభ్యుల ఆందోళన

నవతెలంగాణ - పర్వతగిరి

వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం కల్లెడ శివారు ముంజాలకుంట తండాలో గుర్తు తెలియని వాహనం ఢీకొని ముంజాలకుంట తండాకు చెందిన జాటోతు శ్రీను (32) మృతి చెందాడు. సాయంత్రం పనులు ముగించుకొని ఇంటికి వెళుతున్న క్రమంలో ఈ సంఘటన జరిగింది. ఈ క్రమంలో క్రషర్ ఇంచార్జీ సంపెల్లి దేవేందర్ రావుకు చెందిన ట్రాకర్‌గా గుర్తించినట్లు స్థానికులు చెబుతున్నారు. క్రషర్ సిబ్బంది పై అనుమానంతో మృతదేహాన్ని స్థానిక క్రషర్ వద్దకు తరలించారు. పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఉద్రిక్తతను సద్దుమణిగించేందుకు పోలీసులు ప్రయత్నస్తున్న నేపథ్యంలో శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఎంజిఎం ఆసుపత్రికి తరలిస్తున్నట్లు మృతుని కుటుంబ సభ్యులు, స్థానికులు చెప్పారు. మృతుడు శ్రీనుకు ఒక కుమారుడు, ఒక కూతురు ఉన్నారు.



